
శనివారం 23, ఆగష్టు 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

తప్పులకు తావు లేకుండా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

- మంత్రి అనగాని స్పష్టీకరణ

8

25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

8



## సాస్కికింద అదనంగా రూ.5వేల కోట్లు

కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు

2

## ఎన్డీయే అభ్యర్థికే మా మద్దతు

- దేశం గౌరవించదగ్గ వ్యక్తి రాధాకృష్ణన్

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం


2



# వరదపై అప్రమత్తం!

- కృష్ణా, గోదావరి వరద ఉధృతిపై సీఎం చంద్రబాబు ఆరా
- అనుక్షణం పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- ఎరువుల లభ్యత, క్షేత్రస్థాయి పరిస్థితులపై దిశానిర్దేశం
- కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపైనా ఆరా
- సీఎస్, డీజీపీలతో ఢిల్లీనుంచి టెలికాన్ఫరెన్స్ సమీక్ష

2



# ఇకపై ఏటా డీఎస్సీ



- తల్లికి వందనం పెండింగ్ నిధులు రూ. 325 కోట్లు విడుదల
- గత 14 నెలల్లో సమర్థవంతంగా సంస్కరణల అమలు
- ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే
- దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు
- అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల
- విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

3



## దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్

3

- ఏడాదికి 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం
- పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్
- పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి

## యూరియా సమర్థ పంపిణీపై దృష్టి

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు వినియోగిస్తే కేసులు
- తక్షణ పంటలకు మాత్రమే రైతులు కొనుగోలు చేయాలి
- భవిష్యత్ అవసరాలకు నిల్వ చేసుకోవద్దు

6

## అర్హుల పింఛన్లు తొలగించబోం

- వైసీపీ హయాంలోనే 10 లక్షల పింఛన్ల తొలగింపు
- ఆ విషయంలో జగన్ పార్టీది అనవసర రాద్ధాంతం
- సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్‌కు అప్పీల్ చేసుకోవచ్చు
- పునఃపరిశీలించి అర్హత ఉంటే పునరుద్ధరిస్తాం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ

7

## హిందూ ధర్మంపై విషం చిమ్ముతున్న వైసీపీ

- దేవాలయాలపై తప్పుడు ప్రచారం
- గత దోపిడీ బయటపడుతుంటే జగన్ డైవర్షన్ పాలిటిక్స్
- టీటీడీని దోచుకున్న కరుణాకర్‌రెడ్డి నేడు అసత్య ఆరోపణలు
- దేవాదాయ మంత్రి ఆనం ధ్వజం

7

## తప్పుడు ప్రచారంపై.. నీళ్లు నమిలిన అంబటి

- అమరావతిపై విషం చిమ్మారు
- మండిపడ్డ మంత్రి నిమ్మల

6

## జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*

దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.


టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

చైతన్యరథం

# వరదపై అప్రమత్తం!

- కృష్ణా, గోదావరి వరద ఉధృతిపై సీఎం చంద్రబాబు ఆరా
- అనుక్షణం పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- ఎరువుల లభ్యత, క్షేత్రస్థాయి పరిస్థితులపై దిశానిర్దేశం
- కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపైనా ఆరా
- సీఎస్, డీజీపీలతో ఢిల్లీనుంచి టెలికాన్ఫరెన్స్ సమీక్ష

అమరావతి (చైతన్య రథం): గోదావరి, కృష్ణా నదులకు ఎగువనుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష జరిపారు. సీఎస్ కె విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ఢిల్లీనుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాల పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో శ్రీశైలంనుంచి 5.2 లక్షలు, నాగార్జున సాగర్‌నుంచి 4.32 లక్షలు, పులిచింతల నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని.. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరీవాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతోపాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటంకంటే ముందస్తు



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి... తప్పుడు ప్రచారాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.

### ఎరువుల కొరత లేకుండా చర్యలు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్షించారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు.

ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్టు ఎక్కడనుంచి సమాచారం వచ్చినా... రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటనపైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్‌తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని.. గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్‌ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్‌ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## సాస్కికింద అదనంగా రూ.5వేల కోట్లు

**కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఏపీకి ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ.2,010 కోట్లు లభించాయని వివరించారు. రాష్ట్రంలో పెండింగ్‌లోవున్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ.250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తూర్పుప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి... ఈ పథకం ద్వారా ఏపీ ప్రయోజనం పొందగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా పథకాన్ని అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.



## ఎన్డీయే అభ్యర్థికే మా మద్దతు

- దేశం గౌరవించదగ్గ వ్యక్తి రాధాకృష్ణన్
- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం



ఢిల్లీ (చైతన్య రథం): దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలోవున్న సీఎం చంద్రబాబు శుక్రవారం సీపీ రాధాకృష్ణన్‌ను కలిశారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. "ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచీ ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?" అని చంద్రబాబు స్పష్టం చేశారు.





*ఢిల్లీ పర్యటనలోవున్న సీఎం చంద్రబాబు నాయుడు.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. రామ్మోహన్ నాయుడు దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు దీవెనలు అందించారు. రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.*



# ఇకపై ఏటా డీఎస్సీ

- తల్లికి వందనం పెండింగ్ నిధులు రూ. 325 కోట్లు విడుదల
- గత 14 నెలల్లో సమర్థవంతంగా సంస్కరణల అమలు
- ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే
- దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు
- అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు
- ఫీజు రీ యింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల
- విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి విజయవంతంగా నిర్వహించాం.. ఇకపై ప్రతి ఏటా డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయవద్దన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉంది. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వ స్థానంలో ఉంది, ఈ పరిస్థితిలో మార్పు రావాలి. మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### తల్లికి వందనం చివరి దశ నిధుల విడుదల

తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేశాం, చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325 కోట్లు విడుదల చేశాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, పంజాబ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలుచేస్తున్న విజయవంతమైన విధానాలను అధ్యయనం చేసి, ఉత్తమమైన ప్రీ స్కూల్ పాలసీని సిద్ధంచేయండి. నిర్ణీత క్యాలండర్ ప్రకారం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్, స్పోర్ట్స్ ఫేర్ లు నిర్వహించాలి. ఇందుకోసం శాప్ సహకారం తీసుకోండి. రాజ్యాంగ దినోత్సవం నాడు అసెంబ్లీ లో విద్యార్థులచే ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి స్పీకర్ అనుమతితో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విద్యార్థులను ఎంపిక చెయ్యాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### మౌలిక సదుపాయాలకు దాతల సహకారం

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల (Critical infrastructure) అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల వారు తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప, చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### దేశంలోనే అత్యుత్తమంగా సెంట్రల్ లైబ్రరీ

దేశంలోనే అత్యుత్తమ మోడల్‌తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2 లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంటర్‌లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. పబ్లిక్ లైబ్రరీల్లో నిర్ణీత సమయాలను కచ్చితంగా అమలుచేసేలా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలుచేయండి. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రస్తుతం 13మాత్రమే జిల్లాగ్రంథాలయాలు ఉన్నాయి. వాటితో పాటు కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో కూడా జిల్లా గ్రంథాలయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గ్రంథాలయాలను అనుసంధానిస్తూ ఇంటిగ్రేటెడ్ కామన్ సాఫ్ట్‌వేర్, వెబ్‌సైట్ రూపొందించాలి. అందులో పెండింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బుక్ యాక్సెస్, లైబ్రరీ మేనేజ్‌మెంట్ వివరాలను అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ సూచించారు.

### సెస్సు నిధులతో లైబ్రరీల అభివృద్ధి

స్థానిక సంస్థలనుంచి సుమారు రూ.213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ లైబ్రరీల్లో విజ్ఞానవంతమైన కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. నేషనల్ మిషన్ ఫర్ లైబ్రరీ నుంచి రాష్ట్రానికి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో రాజమండ్రి గ్రంథాలయానికి రూ.87లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఏడాది ప్రభుత్వ లైబ్రరీల్లోని పుస్తకాలతో పోటీ పరీక్షలకు సిద్ధమైన 350మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. లైబ్రరీల వల్ల కలిగే ప్రయోజనాలపై పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలి. పోటీపరీక్షలకు అవసరమైన అన్నిరకాల పుస్తకాలు లైబ్రరీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్‌రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ కృష్ణమోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

---

# దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్

- ఏడాదికి 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం
- పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్
- పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి



ఉండవల్లి(చైతన్యరథం): ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్‌ను దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని అధికారులను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో మంత్రి నారా లోకేష్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్‌ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను అనుసంధానించాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈసందర్భంగా మంత్రి పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్‌ను అభివృద్ధి చేయలేదని, రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతోపాటు న్యాక్, సీడాప్‌ను పోర్టల్‌తో అనుసంధానించనున్నట్లు అధికారులు వివరించారు. ఏడాదికి 50వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 36రంగాలకు సంబంధించి 3వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరుచేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్రలో భాగంగా 16లక్షల మందిని గుర్తించామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారందరికీ వయోజన విద్యా శిక్షణ తక్షణమే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు, ఏపీఎస్ఎస్‌డీసీ అసోసియేట్ డైరెక్టర్ కుమారపురుషోత్తం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు ప్రగతిశీల చర్య

**- మంత్రి నారా లోకేష్**




అమరావతి (చైతన్యరథం): ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడం ఒక ప్రగతిశీల చర్యగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు.

క్రియోటర్ ఎకానమీని బలోపేతం చేయడం.. సామాజిక, విద్యా కంటెంట్‌ను పరిపుష్టం చేయటంతో పాటు, ఆన్‌లైన్ మనీ గేమ్‌ల దుష్ప్రభావాల నుండి ఇది యువతను, కుటుంబాలను రక్షించేందుకు ఈ బిల్లు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. బాధ్యతాయుతమైన, ప్రపంచ స్థాయి గేమింగ్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మా నవకల్పనల రూపకర్తలు, ఎంటర్‌ప్రెన్యూర్స్ ఈ చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించుకుంటారని మంత్రి లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# చిరుకు సీఎం బర్త్‌డే విషెస్



అమరావతి (చైతన్య రథం): మెగాస్టార్ చిరంజీవికి సీఎం చంద్రబాబు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా, దాతృత్వంలో ఆయన అద్భుత ప్రయాణం లక్షలమందికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సేవ, అంకితభావంతో ఎందరో జీవితాలను ప్రభావితం చేయాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆరోగ్యం, ఆనందాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# మెగాస్టార్ చిరంజీవి ఎందరికో ప్రేరణ

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా, సమాజం, ప్రజా జీవితానికి చిరంజీవి చేసిన అద్భుతమైన కృషి గర్వకారణమన్నారు. ఎందరికో ప్రేరణ ఇస్తుందన్నారు. చిరంజీవి మరిని సంవత్సరాలు మంచి ఆరోగ్యం, ఆనందంతో జీవించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## సీపీఐ సీనియర్ నేత

# సురవరం కన్నుమూత



హైదరాబాద్ (చైతన్యరథం): సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25న ఆయన జన్మించారు. 1998, 2004లో జరిగిన ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2012 నుంచి 2019వరకు ఆయన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు.

సురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నారు. సుధాకర్‌రెడ్డి 1974లో విజయలక్ష్మిని వివాహం చేసున్నారు. వారికి ఇద్దరు కుమారులు. కర్నూలులోని ఉస్మానియా కళాశాల నుంచి బీఏ చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు.



*ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 16వ ఆర్థికసంఘం ఛైర్మన్ అరవింద్ పనగరియాతో సమావేశమయ్యారు. స్వర్ణాంధ్ర-2047 సాధనకు ఆర్థికసంఘం తరపున సహకరించాలని ఛైర్మన్‌ను కోరిన చంద్రబాబు -ఏపీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులందేలా సిఫార్స్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధుల కేటాయింపునకు సహకరించాలని కోరినట్టు తెలుస్తోంది. సమావేశంలో సీఎం చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు.*

# టీడీపీ పార్లమెంట్ కమిటీ ఎన్నికలకు ముగ్గురేసి పరిశీలకులు

అమరావతి (చైతన్యరథం): టీడీపీ పార్లమెంటరీ కమిటీల ఎన్నికలకు ఒక్కో పార్లమెంట్ స్థానానికి ముగ్గురు చొప్పున పరిశీలకులను నియమించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పార్లమెంట్ కమిటీల ప్రతిపాదనల కోసం ముగ్గురిని పరిశీలకులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

**పార్లమెంట్‌ల వారీగా పరిశీలకుల వివరాలు:**

1. అరకు (ఎస్టీ) - బెందాళం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం - వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రొతు బంగార్రాజు
3. విజయనగరం - మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గణ బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం - నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు
5. అనకాపల్లి - ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్
6. కాకినాడ - కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్
7. అమలాపురం -కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రాఘురామరాజు
8. రాజమండ్రి - పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్ధసారధి
9. నర్సాపురం - పొంగూరు నారాయణ, నూకసాని బాలాజీ, అనిమిని రవి నాయుడు
10. ఏలూరు - గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు
11. మచిలీపట్నం - కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీల గోవింద సత్యనారాయణ
12. విజయవాడ-పయ్యావుల కేశవ్, బి.టి.నాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి
13. గుంటూరు - ఎన్‌ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున
14. నరసరావుపేట -జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మండలపు రవి
15. బాపట్ల - పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి
16. ఒంగోలు - గుమ్మడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్
17. నెల్లూరు - ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణి ప్రసాద్, దూండి రాకేష్
18. తిరుపతి -మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్
19. రాజంపేట - ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వర రావు యాదవ్
20. చిత్తూరు - బి.సి. జనార్ధనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాలరావు
21. నంద్యాల - సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు
22. కర్నూలు - నక్కా ఆనందబాబు, బి.కె. పార్ధసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
23. కడప - బీద రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి
24. అనంతపురం - ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్
25. హిందూపురం - దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భారత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి

అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు. నరసరావుపేట. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశం ఈ నెల 24 తేదీ జరగనుంది. అరకు. కాకినాడ. అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప. హిందూపూర్ పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశం 25 తేదీన, 26 తేదీన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం. రాజమండ్రి, నెల్లూరు, తిరు పతి, నంద్యాల, కర్నూలు, అనంత పురం పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశాలు జరుగుతాయి.

# డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదల

అమరావతి (చైతన్యరథం): మెగా డీఎస్సీ- 2025 మెరిట్ జాబితా శుక్రవారం రాత్రి విడుదలైంది. మెరిట్ జాబితాను డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు ఈ వెబ్‌సైట్ల నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు.

వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్' లోకి వచ్చిన అభ్యర్థులకు వారి వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందించనున్నట్టు అధికారులు తెలిపారు.

**ఈ సర్టిఫికెట్లు తప్పనిసరి.. ముందే అప్‌లోడ్ చేయాలి**

కాల్ లెటర్ అందిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, ఐదు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని కన్వీనర్ ఓ ప్రకటనలో సూచించారు. వెరిఫికేషన్‌కు హాజరు కావడానికి ముందే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరన్నారు. వెరిఫికేషన్ సమయంలో సమర్పించాల్సిన సర్టిఫికెట్ల వివరాలతో కూడిన చెక్ లిస్టును డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా, తగిన విద్యార్హతలు లేనట్లుగా రుజువైనా మెరిట్ లిస్టులో తరువాత ఉన్న అభ్యర్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

# అభివృద్ధిపథాన ఆంధ్ర పరుగు

- చంద్రన్న పాలనతో రాష్ట్రంలో ప్రతి ఇంటా కాంతులు
- సూపర్ సిక్స్ హామీల అమలుతో కూటమి సూపర్ హిట్
- 14 నెలల పాలనలోనే సంక్షేమం, అభివృద్ధికి బాటలు
- ఐదేళ్ల వైసీపీ హయాంలో అటకెక్కిన రాష్ట్రాభివృద్ధి
- రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌తో సాధించిన ప్రగతి శూన్యం..
- మోసం, దోపిడీ, దౌర్జన్యాలు, భూకబ్జాలే జగన్ పాలన

ఒక మంచి గురించి చెప్పాలంటే..ముందు ఐదేళ్లు విధ్వంస పాలన సాగించిన రాక్షసుడి గురించి చెప్పాలి. ఆ రాక్షసుడే జగన్‌రెడ్డి. 2019-2024 మధ్యకాలంలో విధ్వంసం, వినాశనమే అజెండాగా రాక్షస పాలన సాగించాడు జగన్‌రెడ్డి. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సుపరిపాలన సాగిస్తున్నారు సీఎం చంద్రబాబు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను మించిసంక్షేమాన్ని అమలుచేసి.. పేదల పక్షపాతిగా నిలిచారు చంద్రన్న. ప్రజానాయకుడంటే ఎన్నికల ముందు హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం కాదు. హామీ ఇచ్చామంటే ఆ హామీ అమలుకు కట్టుబడి పని చేయాలని, పేదలను ఆదుకోవాలని, అక్కచెల్లెమ్మలకు అండగా నిలబడాలని, వృద్ధులకు కొడుకులా ఆసరాగా ఉండాలని,నిరాశ్రయులకు మూడు పూటలా పట్టెడన్నం పెట్టే అపద్భాంధవుడిలా ఉండాలని చంద్రబాబు ప్రభుత్వ పాలన చూస్తే అర్థమవుతుంది. అధికారం అంటే.. సొంతవారికి దోచిపెట్టాలి, జిల్లాలకు జిల్లాలను వాటాలు వేసుకొని భూకబ్జాలతో పంచుకోవాలి, మైనిం గ్, మద్యం, బియ్యం కుంభకోణాలు సాగించి కోట్లు దండుకోవాలి.గత వైసీపీ ప్రభుత్వం పాలనలో చేసింది, ప్రజలు చూసిందీ ఇదే. చాలీచాలని ఉపాధి అవకాశా లతో జీవితాన్ని నెట్టుకొస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమాన్ని అమలుచేస్తూ రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా కృషి చేయడమే ప్రభుత్వ విధివిధానమని ఈ 14నెలల కూటమి పాలన చూస్తే అర్థమవుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన 100శాతం హామీల్లో దాదాపు 70శాతంపైగా హామీలను 14నెలలకాలంలోనే అమలు చేసి చూపించారు సీఎం చంద్రబాబు నాయుడు. చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి రాష్ట్రంలో కొత్త చరిత్రకు నాంది పలికారు. వెనకబడిన జిల్లాలకు వెన్నెముకగా నిలిచారు. రైతును రాజుని చేశారు. చేనేత కు చేయూతనిందించి,మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా కాకుండా అభివృద్ధి సాధకులుగా మార్చే విధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. రైతు బాగుండాలని వ్యవసాయానికి అత్యధిక ప్రోత్సాహకాలు అందజేశారు. రాష్ట్రమంతా సుభిక్షంగాఉండాలని యుద్ధ ప్రాతిపదికన అన్ని పెండింగ్‌ప్రాజెక్టులనూ పూర్తి చేసేం దుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు ప్రారం భించారు. పోలవరం ప్రాజెక్ట్‌కు పునర్జీవం పోశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.70 వేలకోట్లతో పనులు ప్రారంభించారు.

## 14 నెలల్లో జరిగిన మంచి:

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసానిచ్చే పెన్షన్ పెరిగింది. మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందింది. పేదలు, నిరాశ్రయులకు మూడు పూటలా రూ.5కే పట్టెడు అన్నం దొరుకుతుంది. చేనేత లు, నాయీ బ్రాహ్మణులకు విద్యుత్ రాయితీ అందింది. గుంతలులేని రహదారుల్లో వాహనాలు పరుగులు తీస్తు న్నాయి. అన్నదాతకు ధాన్యం సొమ్ము 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమైంది. ప్రతి జిల్లాకు పరిశ్రమలు వచ్చాయి, వస్తున్నాయి. రాయలసీమ సోలార్ హబ్‌గా మారుతోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లకుండా సంక్షేమానికే వినియోగిస్తున్నారు. విశాఖకు ఐటీ కంపెనీలు వచ్చాయి. అమరావతి రాజధాని నిర్మాణపనులు మొదలయ్యాయి. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆగింది, రూ.11,400 కోట్లు ప్రత్యేకప్యాకేజీ వచ్చింది. విశాఖకు రైల్వే జోన్ కార్యాలయం వచ్చింది. రాజధాని ప్రాంతా నికి కొత్త రైల్వే లైన్ వచ్చింది. పోర్టు నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. గంజాయి అక్రమ రవాణా ఆగింది. దేవాలయాల్లో దీపధూప నైవేద్యాలు సాగుతున్నాయి. అర్చకులు, ఇమామ్, మౌజమ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు అందుతున్నాయి. కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికింది. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లకే అధికారాలు లభించాయి. నాణ్యమైన మద్యం తక్కువ ధరకే లభిస్తుంది. ఉచితంగా ఇసుక దొరుకుతుంది. టీటీడీ ప్రక్షాళన జరిగింది. భూకబ్జాలు ఆగాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం తగ్గింది. పేదల ఇంటికే రేషన్ బియ్యం చేరుతుంది.

## రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో జగన్‌రెడ్డి చేసింది శూన్యం:

గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో 12 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కనీసం 10శాతం అంటే లక్ష కోట్లు కూడా సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయలేదు. పేదల సంక్షేమం గురించి ఆలోచించలేదు. వెనుకబడిన జిల్లాల పురోగతికి బాటలు వేయలేదు. పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోలేదు. రైతన్నకు అండగా నిలవలేదు. భవన నిర్మాణ కార్మికులకు బాసట ఇవ్వలేదు. మహిళల ఆర్థిక పురోభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. ఇసుకను అధిక ధరకు విక్రయించి సొమ్ముచేసుకుంది. మద్యం విధానంలో కొత్త పాలసీని తీసుకొచ్చి ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని నమ్మించి కోట్లకు కోట్లు దోచుకుంది. పేదలకు పంచాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించి కోట్ల రూపాయల దోపిడీకి తెరతీశారు. జగనన్న కాలనీల పేరుతో పేదలకు ఇళ్ల ఇస్తున్నామని మభ్యపెట్టి వైసీపీ నేతలే దోచుకున్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌కు తెరతీశారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్‌రెడ్డి రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయకపోగా ఒక్క పరిశ్రమని కూడా తీసుకురాలేదు. ఉత్తరాంధ్రను రాజధాని చేస్తానని నమ్మబలికి ఉత్తరాంధ్ర ఊపిరి తీశాడు. విశాఖలో పరిశ్రమలు రాకపోగా జగన్ పాలన చూసి ఉన్న పరిశ్రమలే పారిపోయాయి. కలల రాజధాని అమరావతిని ఐదేళ్లు నీటముంచి మూడు రాజధానులంటూ పిచ్చి ప్రేలాపనలతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయ చదరంగం ఆడాడు. మాటలే తప్ప ప్రజా శ్రేయస్సుకు పనికొచ్చే ఒక్క పనీ వైసీపీ నేతలు చేపట్టలేదు. ఇలాంటి నాయకుడినా మనం ఎన్నుకుంది? ఇలాంటి పార్టీకా మన ఓట్లు వేసింది అంటూ బాధపడని ఇల్లు లేదు. ఆవేదన చెందని వర్గం లేదు. 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి నూతన శకానికి ఏపీ ప్రజలు నాంది పలికారు. కూటమి ప్రభుత్వానికి భారీ విజయాన్ని అందించి విజయ బావుటా ఎగరవేశారు.

## అధికారం చేపట్టిన రోజే ఐదు సంతకాలతో నవశకం:

2024 జూన్ 12న అధికారంలోకి వచ్చిన తొలిరోజే సీఎం చంద్రబాబు ఐదు దస్త్రాలపై సంతకాలు చేశారు. అప్పటివరకు రూ.3 వేలు కూడా ఇవ్వలేని పింఛనును రూ.4 వేలు చేశారు. 64 లక్షల మందికి పింఛను సొమ్ము అందించారు. 16,437 డీఎస్సీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ఏడాదిలోపే వాటిని భర్తీ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి భూ వివాదాలకు పరిష్కారం చూపారు. రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి.. పేదలకు పట్టెడన్నం పెట్టారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా స్కిల్ సెన్సస్ ఫైలుపై సంతకం చేశారు. అధికారం చేపట్టిన తొలిరోజే చెప్పిన హామీలను అమలు చేసి చంద్రబాబు పేద ప్రజల గుండెల్లో నిలిచారు.

## 14 నెలల్లోనే రూ.5 లక్షల కోట్ల విలువైన పనులు ప్రారంభం:

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు యువగళం పథకం ద్వారా రాష్ట్రంలో ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పారదోలి యువతకు భరోసా కల్పిస్తూ అనేక పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించింది. తద్వారా రాష్ట్రంలో 8.5 లక్షల ఉద్యోగావకాశాలు సృష్టించారు. ఏడాదిలోనే రూ.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్ట్ పనులు రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్నాయి. వెనబడిన రాయలసీమలోనే 49 భారీ ప్రాజెక్టులు పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సుమారుగా రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి.

## ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు:

అధికారంలోకి వచ్చిన రోజునుంచే సూపర్ సిక్స్ పథకాల అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలే కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇప్పటికే రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించింది. తద్వారా రాష్ట్రంలో 8.5 లక్షల ఉద్యోగావకాశాలు సృష్టించారు. ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ చేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేంద్ర నిధులను జోడించి.. రైతుల ఖాతాలకు జమ చేసింది. 47 లక్షల మంది రైతులకు ఈ పథఖం అమలు చేశారు. దీపం-2 పథకం ద్వారా కోటిమందికి పైగా మహిళలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తోంది. ఏడాదిలోనే ఒకేసారి 3 సిలిండర్లకు గాను గ్యాస్ కంపెనీలకు చంద్రబాబు ప్రభుత్వం ముందుగానే డబ్బులు చెల్లించింది. నిరుపేద రహిత రాష్ట్రంగా ఏపీని ఆవిష్కరించేందుకు పీ-4ను ప్రభుత్వం అమలు చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. సుమార్ రూ.2 వేల కోట్లు ఏటా ప్రభుత్వంపై భారం పడనుంది. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టి వెళ్లింది. ఏడాదికి సుమారు రూ.60 వేల కోట్లు వడ్డీ, అసలు చెల్లించడానికే సరిపోతుంది. ఇంత అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో పథకాలను అమలు చేస్తూనే.. పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా కూడా.. ఏడాదిలోనే సుమారుగా 70శాతానికిపైగా హామీలను అమలు చేసి చరిత్రలో నిలిచారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:

మహిళా సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేశారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచారు. అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రూ.1.5 లక్షలమేర గ్రాట్యుటీ అందజేస్తున్నారు. 175నియోజకవర్గాల్లో 175ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గుంతలమయమైన రోడ్లవల్ల జగన్ పాలనలో రోడ్ల ప్రమాదాల్లో 43వేల మంది మృతి చెందారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 20వేల కి.మీ రోడ్లను రూ.900 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు చేసింది. ఉచిత ఇసుక విధానంతో 125వృత్తులు, వ్యాపారులకు ఉపాధి బాటలేసింది. 40 లక్షల భవన నిర్మాణ కార్మికులకు చేతి నిండా పని దొరికింది. ఫీజు రీయింబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ, ధాన్యం కొనుగోలు, ఉద్యోగుల వేతనాలు, కాంట్రాక్టర్ల బిల్లులు.. ఇలా గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో రూ.24 వేల కోట్లు చెల్లింపులు చేసింది. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టింది.

## పరుగులు పెడుతున్న సాగునీటి రంగం:

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.12,157 కోట్లు సాధించగలిగింది కూటమి ప్రభుత్వం. ఏపీ బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,000 కోట్లు చెల్లించింది. రూ.990 కోట్లతో పోలవరం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు మొదలుపెట్టింది. వరదల్లోనూ పోలవరం పనులు చకచక సాగుతున్నాయంటే అది చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. ఉత్తరాంధ్రకు గోదావరి నీటిని అందించాలన్న సంకల్పంతో రూ.1000 కోట్లతో 8దశల్లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తోటపల్లి, వంశధారవంటి ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించింది. 2026 జూన్‌నాటికి వెలిగొండ ప్రాజెక్ట్ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన పనులు సాగిస్తోంది. రాయలసీమ సాగునీటి ప్రాజెక్ట్‌లకు రూ.6 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించి ఖర్చు చేస్తోంది. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా రూ.3870 కోట్లు ఫేజ్ 1, 2లకు వెచ్చిస్తోంది. 12 ఏళ్ల తర్వాత 12 పంపుల ద్వారా రాయలసీమకు 40 టీఎంసీ నీటిని ఎత్తిపోసేలా కాల్వల విస్తరణ చేపట్టింది. శ్రీశైలం, ధవళేశ్వరం ప్రాజెక్టుల పటిష్టతకు రూ.330 కోట్లు ఖర్చు చేస్తోంది. లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కృష్ణా, గోదావరి డెల్టా కాల్వల మరమ్మతులు, మెయిటెనెన్స్ కోసం రూ.600కోట్లు వెచ్చిస్తోంది. విజయవాడకు వరదలు రాకుండా శశ్వాత పరిష్కారం చూపే దిశగా రూ.39 కోట్లతో బుడమేరు వాగును పటిష్టపర్చింది. రిటైనింగ్ వాల్ నిర్మించి విజయవాడ ప్రజలకు అండగా నిలిచింది.

జూలై మాసంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీటిని దిగువకు విడుదల చేసేలా చర్యలు తీసుకుంది. వేసవి కాలంలోనూ 600 టీఎంసీ నీటిని నిల్వ చేసుకొని ప్రజలకు సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 2050టీఎంసీ నీరు వివిధ ప్రాజెక్టులు, జలాశయాలు, చెరువుల ద్వారా నిల్వ చేయగలిగామంటే.. అది సీఎం చంద్రబాబు ముందు చూపునకు నిదర్శనం కాకపోదు.


గత పాలకుడిలా మాటలు చెప్పి మోసం చేయడం కాకుండా... ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పినట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మనసులో సుస్థిరస్థానం సంపాదించారు. ఈ 14 నెలల కాలంలో కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా పాలన సాగింది, సాగుతోంది. ఏ ఒక్క వర్గం ఇబ్బంది పడకుండా అందరికీ సంక్షేమం అమలు చేస్తూ రాబోయే 4 ఏళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ, రాజధాని అమరావతిని విశ్వనగరం చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థను రాజధాని అమరావతిలో నెలకొల్పి ప్రపంచ పటంలో అమరావతికి ప్రతిష్టాత్మక స్థానం కల్పించే దిశగా కృషి చేస్తోంది.

దేశంలోనే ఎక్కడా అమలు చేయని విధంగా పీ-4 ద్వారా రాష్ట్రంలో పేదరికంలేని సమాజ ఆవిష్కరణఖు ప్రణాళికలు రచించి... 2029నాటికి 15లక్షల కుటుంబాలను పేదరికంనుంచి వృద్ధిలోకి తెచ్చేందుకు కృషి చేస్తోంది. కూటమి పాలనలో ప్రతి పల్లె, ప్రతి గడప, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో విరాజిల్లుతుంది. ఇది కదా మనకు కావాల్సిన ప్రభుత్వం. ఇలాంటి నాయకుడిని కదా మనం ఎన్నుకోవాల్సింది, మన సమాజానికి కావాల్సింది అని తెలుగు ప్రజలు గర్వపడుతున్నారు. రాబోయే 4 ఏళ్లల్లో దేశంలోని ప్రముఖ నగరాలతో పోటీ పడేలా అమరావతి ఉండబోతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. విలనిజం ఉన్న నాయకుడు పోయి... విజనరీ నాయకుడు మనకు వచ్చాడు. అంతా మంచే జరుగుతుంది. మరింత మంచికాలం ముందుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్

# యూరియా సమర్థ పంపిణీపై దృష్టి

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు వినియోగిస్తే కేసులు
- తక్షణ పంటలకు మాత్రమే రైతులు కొనుగోలు చేయాలి
- భవిష్యత్ అవసరాలకు నిల్వ చేసుకోవద్దు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో యూరియా కొరత లేకున్నా.. పంపిణీలో తలెత్తుతున్న గందరగోళం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నందున.. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుత యూరియా లభ్యత, క్షేత్ర స్థాయి పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత స్థాయి అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, ముఖ్యమంత్రి కార్యాలయ అదనపు సెక్రటరీ రాజమౌళి, డీజీపీ విజిలెన్స్, డీజీపీ ఇంటెలిజెన్స్, వ్యవసాయ, సహకారశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా సహకార అధికారులు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్ర అవసరాల కన్నా ఎక్కువ మొత్తంలో యూరియాను కేంద్రం సరఫరా చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అంతర్గత యాజమాన్యం సరిగా లేకపోవడం వల్ల యూరియా పంపిణీలో చాలా చోట్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై వస్తున్న పత్రికా కథనాల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. పంపిణీ వ్యవస్థలో ఏర్పడిన సమస్యను సరిగా గుర్తించి సరిదిద్దేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా, లభ్యత విషయంలో రైతులకు ఎటువంటి తప్పుడు సందేశాలు అందకుండా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులు కూడా ముందస్తు అవసరాలకు, రాబోయే రబీసీజన్‌కు కూడా సరిపడే యూరియాను ఇప్పటినుండే కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని కోరారు. మార్క్ ఫెడ్ కు, ప్రైవేట్ వ్యాపారులకు ప్రస్తుతం ఉన్న యూరియా పంపిణీ నిష్పత్తి 50:50 నుండి 70:30 ఉండేలా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. యూరియా వినియోగాన్ని వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు దారి మళ్ళకుండా గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలన్నారు. తక్షణమే జిల్లాల పరిధిలో పోలీస్, రెవెన్యూ, పరిశ్రమలు, తదితర శాఖలతో సంయుక్త పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్ బఫర్ కేటాయింపులనుండి గ్రామ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు ఎరువులను సకాలంలో అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. వీటికి అయ్యే రవాణా ఖర్చును ప్రభుత్వం భరించే విధంగా ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ యూరియా వినియోగంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అపోహలను తొలగించేందుకు జిల్లా కలెక్టర్లు మరింత పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమల అవసరాలకు యూరియా దారి మళ్ళకుండా నిఘా పెంచాలని, కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కృష్ణా, ఏలూరు, గోదావరి జిల్లాలలో ఆక్వా సాగును దృష్టిలో ఉంచుకుని మరింత నిఘా పెట్టాలన్నారు.

వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యూరియా సరఫరాలో ఇబ్బందులు ఉంటాయనే తప్పుడు సమాచార వ్యాప్తి కారణంగా చాలా ప్రాంతాల్లో రైతులు అవసరం కన్నా ఎక్కువ మొత్తంలో యూరియాను ముందుగా కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించగా, రబీ సీజన్ కు 9.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించిదని, రైతులు ఎటువంటి అభద్రతకు, ఆందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కువ మొత్తంలో ఎరువులను ముందుగానే కొనుగోలు చేయవద్దని కోరారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసినపుడు ఈ పోస్ మెషిన్ ద్వారా ఈ కేవైసి కోసం రైతులే తప్పనిసరిగా వేలి ముద్రలు వేయాలనే నిబంధనను, రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు 2018 నుండి తొలగించారన్నారు. దీనిని అవకాశంగా చేసుకుని కొంతమంది యూరియాను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఎరువులను వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు వాడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిబంధనలకు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకునేలా కేసులు నమోదు చేయాలని కోరారు సీఎస్ విజయానంద్ అడిగిన కొన్ని విషయాలకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు సమాధానమిస్తూ ఇప్పటివరకు ఖరీఫ్ సీజన్ లో వివిధ ఏజెన్సీ ల ద్వారా ఎరువుల కేటాయింపులు, జోన్‌ల వారీగా ఎరువుల సరఫరా, పంపిణీ పరిమాణాన్ని తెలియజేశారు. రాష్ట్రంలో ముందుగా వర్షాలు సమృద్ధిగా కురవడం, వరదల వల్ల కాలువలలో, నదులలో నీరు బాగా చేరి శివారు ప్రాంతాలకు సైతం నీరందుతున్నందున వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని, మొక్కజొన్న పంట విస్తీర్ణం ఎక్కువగా పెరిగిందన్నారు. మెట్ట పంటలకు కూడా వినియోగించటం వల్ల 83,000 మెట్రిక్ టన్నుల ఎరువులను వాడారని తెలిపారు.

రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ జిల్లాలలో ఎరువుల సరఫరా పై హెల్ప్ లైన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. జిల్లాల్లో ఎరువుల లభ్యత, రాబోయే రోజుల్లో ఎరువుల సరఫరా తదితర అంశాలపై రోజు వారి నివేదికలను అన్ని రకాల మీడియా ప్లాట్ ఫారం లకు పంపాలన్నారు.

విజిలెన్స్ డీజీపీ మాట్లాడుతూ రైతులలో యూరియా లభ్యతపై ఉన్న అపవాదు, అనుమానాలను తక్షణమే తొలగించి రైతులకు భరోసా ఇచ్చే చర్యలను తీసుకోవాలన్నారు. యూరియా పంపిణీపై క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సూక్ష్మ పరిశీలన జరిపి ఎవరికి చేరతోందనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయం అదనపు సెక్రటరీ రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కేంద్ర ఎరువుల శాఖను సంప్రదిస్తే.. యూరియా పంపిణీలో రాష్ట్రం సరైన దృష్టి పెట్టడం లేదని కేంద్రం చెబుతోందన్నారు. రైతులకే ఎరువులు అందాలి.. ఇతర పరిశ్రమల అవసరాలకు దారి మళ్ళకుండా చూడటంపై జిల్లా కలెక్టర్లు దృష్టి కేంద్రీకరించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఇంటెలిజెన్స్ డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు భరోసా కల్పించే చర్యలను చేపట్టాలన్నారు.

కార్యక్రమ ముగింపులో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుని, రైతుల్లో అభద్రత భావాన్ని తొలగించి, వారిలో సానుకూల ధోరణి పెరిగేలా చూడాలన్నారు. కలెక్టర్లు ఇప్పటినుండి రోజు వారి సమీక్షలు జరుపుతూ, ఎప్పటికప్పుడు పత్రికలకు సమాచారం అందించాలన్నారు. రబీ సీజన్‌కు ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేసుకోవలసిన ఆవసరం లేదనే సందేశాన్ని రైతులకు అందేలా చూడాలని ఆదేశించారు.

### తప్పుడు ప్రచారంపై..

## నీళ్లు నమిలిన అంబటి

**- అమరావతిపై విషం చిమ్మారు: మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి (చైతన్యరథం): అమరావతిని లేపడానికి పొన్నూరుని ముంచేశారు అంటూ ఆ నియోజకవర్గ వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ చేసిన ఆరోపణలు నీటి రాతలు, నీటి మూటలని తేలిపోయిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. అమరావతితో శుక్రవారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ స్పష్టంగా చెబుతున్నా వినకుండా... కొండవీటి వాగు నీటితో పొన్నూరు మునిగి పోయింది అంటూ ప్రజల్ని భయకంపితుల్ని చేసిన అంబటి అబద్ధాలపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసిందని చెప్పారు. ఆ కేసు విచారణలో పోలీసులు అడిగిన ఏ ప్రశ్నకు సమాధానం చెప్పకపోవడం, నీళ్లు నమలడం, సంబంధం లేని విషయాలు మాట్లాడటం, పార్టీ పెద్దలు చెప్పమన్నారు. చెప్పాను.. అనడం ఆయన బాధ్యతా రాహిత్యానికి, ఆ పార్టీ రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యల సారాంశాన్ని తను చెక్ చేసుకోలేదని .. పరోక్షంగా తప్పు ఒప్పుకున్నారు. కొండవీటి వాగు వరద నీటిని కేడబ్ల్యూ కెనాల్ కు వదలడం మీరు చూశారా? గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ మూసి ఉందా? తెరిచి ఉందనే విషయం మీకు తెలుసా? కొండవీటి వాగు వరద నీటిని కాలవల్లోకి వదలడం మీరు చూశారా? చూస్తే ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారా? అని పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఒక్కదానికి కూడా అంబటి సమాధానం చెప్పలేకపోయారు. అలాగే మంగళగిరి, చేబ్రోలు, పెదకాకాని, తాడికొండ ప్రాంతాల్లో కురిసిన అధిక వర్షపాతాన్ని మీరు గుర్తించారా అని అడగ్గా సమాధానం చెప్పకుండా నీళ్లు నమిలారు. చేబ్రోలులో 299 మిల్లీ మీటర్లు, పెదకాకానిలో 260 మిల్లీమీటర్లు అత్యధిక వర్షపాతం నమోదైన విషయం తెలుసా అని అడిగిన ప్రశ్నకు కూడా అంబటి దగ్గర సమాధానం లేకపోవడం వాళ్ళ అబద్ధాలకు పరాకాష్ట అని మంత్రి నిమ్మల విమర్శించారు. ప్రకాశం బ్యారేజీ గేటు పాడయ్యాయి.. బెజవాడ మునిగిపోతుంది, పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయింది, కొండవీటి వాగు వరదకు అమరావతి మునిగిపోతుంది, తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయి పెను ప్రమాదం ముంచుకొచ్చేస్తోంది.. వంటి పచ్చి అబద్ధాలు, అసత్యప్రచారాలతో వైసీపీ నేతలు, దాని అనుబంధ మీడియా ప్రజల్ని భయ కంపితుల్ని చేశారని దుయ్యబట్టారు. నేతి బీరలో నెయ్యి ఎంత ఉంటుందో వైసీపీ నేతల మాటల్లో కూడా వాస్తవల అలాగే ఉంటుంద న్నారు. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ క్రీడా వేదికగా విశాఖ

**- ఎమ్మెల్యే గంటా, శాప్ చైర్మన్ రవినాయుడు**

**- 29న నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని కొమ్మాదిలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం**



విశాఖపట్నం (చైతన్యరథం): అంతర్జాతీయ క్రీడా వేదికగా విశాఖ జిల్లాను తీర్చిదిద్దుతామని, ఈనెల 29న విశాఖపట్టణంలో నేషనల్ స్పోర్ట్స్ డే ను నిర్వహించడం సంతోషదాయకమని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖపట్టణంలో ఈనెల 29న జరగనున్న "నేషనల్ స్పోర్ట్స్ డే" సందర్భంగా భీమిలి నియోజకవర్గంలోని కొమ్మాది డీఎస్ఏ స్టేడియంలో శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బెలూన్లు ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు, విశాఖ, మన్యం జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడలకు అన్ని విధాలుగా విశాఖపట్టణం అనుకూలంగా ఉంటుందన్నారు. విశాఖపట్టణం నుంచి అనేకమంది క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణిస్తున్నారన్నారు. క్రీడాహబ్ గా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు.

అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఈనెల 29న విశాఖపట్టణం వేదికగా నేషనల్ స్పోర్ట్స్ డే ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. స్పోర్ట్స్ డే వేడుకలకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని తెలిపారు. తిరుపతిలో ఈనెల 24,25,26 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సీఎం చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామని వివరించారు. అలాగే విశాఖ జిల్లాలో స్పోర్ట్స్ అకాడమీలను త్వరలోనే పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు క్రీడాకారులతో కలిసి పలు క్రీడలు ఆడటంతోపాటు డీఎస్ఏ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, పలువురు అర్జున అవార్డు గ్రహీతలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# హిందూ ధర్మంపై విషం చిమ్ముతున్న వైసీపీ

- దేవాలయాలపై తప్పుడు ప్రచారం
- గత దోపిడీ బయటపడుతుంటే జగన్ డైవర్షన్ పాలిటిక్స్
- టీటీడీని దోచుకున్న కరుణాకర్‌రెడ్డి నేడు అసత్య ఆరోపణలు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో హిందూ ధర్మం, ఆచారాలు, భగవంతుడిని రాజకీయ ఉచ్చులోకి లాగే ప్రతిపక్షం ఉండటం బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి.. ఆలయాలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, ఆ పార్టీ నేతల విమర్శలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడుతూ, దేవాలయాలను పవిత్రంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించారన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాలన ప్రారంభించిన చంద్రబాబు, అన్ని మతాలను గౌరవిస్తారని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్ష హోదా కూడా లేని వైసీపీ, దాని నాయకులు, హిందూ మతంపై విశ్వాసం లేని వ్యక్తులు రాజకీయ కుటిల క్రీడలో భాగంగా హిందువుల మనోభావాలను గాయపరుస్తూ దేవాలయాలపై విషప్రచారం చేయడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం హిందువులు ఆరాధించే దేవాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టింది. గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే దేవాలయాల ప్రక్షాళనకు అనేక కార్యక్రమాలు చేపట్టింది. చంద్రబాబు చిత్తశుద్ధిని, కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రజలు ప్రశంసలు కురిపిస్తుంటే.. వైసీపీ ద్వేషపూరిత ధోరణితో దేవాలయాలపై, పాలకమండళ్లపై నిరంతరం విమర్శలు చేస్తోంది. తిరుమలపై వైసీపీ నాయకులు చేస్తున్న విషప్రచారానికి దేవుడు క్షమించడు. జరగని విషయాలను జరిగినట్లు అనుకూల మీడియాలో ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారనే పిచ్చి భ్రమలో వైసీపీ ఉందని మంత్రి ఆనం ధ్వజమెత్తారు.

**దిగజారిన ప్రతిపక్షం**

దేవుడిపై ఇటువంటి తప్పుడు విధానాలు సరికాదని, 40 ఏళ్ల తన రాజకీయ చరిత్రలో ఇంత దిగజారుడు ప్రతిపక్షాన్ని ఎన్నడూ చూడలేదని మంత్రి ఆనం విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని అపవిత్రం చేసేలా, ఆధ్యాత్మిక సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేస్తూ జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆరోపించారు. జగన్‌ను తట్టుకోలేక ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదా లేకపోవడంతో అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న ఏకైక నాయకుడు జగన్ అని అన్నారు. వైసీపీ తరపున గెలిచిన 11 మంది శాసనసభ్యుల్లో సగం మంది సెంట్రల్ జైళ్లలో ఉన్నారని, ఇది వైసీపీ గత పాపాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రతిపక్షం లేని శాసనసభను ఎన్నడూ చూడలేదని, వైసీపీ నడిపిన లిక్కర్ స్కాం దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని, భూదోపిడీ విషయాలు కూడా బయటకు వస్తున్నాయని ఆయన వెల్లడించారు. పులివెందులలో జగన్‌ను ప్రజలు తిరస్కరించారని, తమకు ఎందుకు ఇటువంటి తీర్పు వచ్చిందో ఆలోచించకుండా తిరిగి ప్రజలపైనే నిందలు వేస్తున్నాడని జగన్‌పై విమర్శలు గుప్పించారు. వైసీపీ దుర్మార్గాలు, అవినీతి, దోపిడీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి జగన్ డైవర్షన్ పాలిటిక్స్ ఎంచుకున్నాడని ఆరోపించారు.

**దేవాలయాల పవిత్రతను పరిరక్షించేలా..**

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన 95% హామీలను నెరవేర్చింది. హిందూ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేశాం. అర్చకుల వేతనం రూ.10,000 నుంచి 15,000కి పెంచాం. రూ.66 కోట్లతో 5,211 మంది అర్చకులకు ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.5,000 నుంచి 10,000కు పెంచాం. వేద విద్య చదివిన 599 మంది నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి ఇస్తున్నాం. దేవాలయ ఆగమ సంప్రదాయాల్లో అధికారుల జోక్యం లేకుండా ఉత్తర్వులు జారీ చేశాం. నాయీ బ్రాహ్మణులకు ట్రస్టు బోర్డులలో సభ్యత్వం కల్పించే చట్టం తీసుకొచ్చాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.25,000 వేతనం ఉండేలా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వం దేవదాయ శాఖలో ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం 500కు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వెనుకబడిన జిల్లాల్లో శిథిలమైన 377 దేవాలయాలను రూ.777 కోట్లతో పునర్నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 206 ఆలయాల పునర్నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన వాటికి టెండర్లు పిలిచాం. గత ప్రభుత్వం ఒక్క ఆలయాన్ని కూడా పట్టించుకోలేదని మంత్రి ఆనం దుయ్యబట్టారు.



దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా..

కూటమి ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ, తిరుమలను ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడానికి, టీటీడీ పవిత్రతను కాపాడడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ, వైసీపీ గతంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై రుద్దాలని చూస్తోందని ఆయన విమర్శించారు. టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి నాస్తికుడని అందరికీ తెలుసని, టీటీడీని రాజకీయ అడ్డాగా మార్చి దోపిడీ చేసినవాడు ఇప్పుడు పవిత్రత గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు చదివినట్లు ఉంది. లడ్డు కల్తీ ఎక్కడి నుంచి మొదలైందో ప్రజలకు తెలుసని, స్వామివారి సొమ్మును సత్రాలు కట్టే నెపంతో కరుణాకర్‌రెడ్డి దోచుకున్నాడు. దేవుడిని సైతం వదలకుండా వైసీపీ నేతలు దోచుకున్నారని అందుకే 11 సీట్లు వచ్చాయి. అయినా బుద్ధి రాలేదు. హిందూ దేవాలయాలపై విషప్రచారంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తోంది. వైసీపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి. కరుణాకర్ రెడ్డి వంటి నాస్తికులకు బుద్ధి చెప్పాలి. వైసీపీ పాలనలో విధ్వంసానికి గురైన దేవాదాయ శాఖను చంద్రబాబు దీర్ఘదృష్టితో తిరిగి గాడిలో పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. సుపరిపాలన అందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోంది. దేవుడి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో వైసీపీ దుర్మార్గాలను ఎదుర్కొంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

# అర్హుల పింఛన్లు తొలగించబోం

- పింఛన్లకు శ్రీకారం చుట్టిన టీడీపీ ప్రభుత్వమే వాటిని ఎందుకు తొలగిస్తుంది?
- వైసీపీ హయాంలోనే 10 లక్షల పింఛన్ల తొలగింపు
- ఆ విషయంలో జగన్ పార్టీది అనవసర రాద్ధాంతం
- సర్టిఫికేట్ల రీ వెరిఫికేషన్‌కు అప్పీల్ చేసుకోవచ్చు
- పునఃపరిశీలించి అర్హత ఉంటే పునరుద్ధరిస్తాం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): అర్హులైన వారి పింఛన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని, ఈ విషయంలో వైసీపీ చేస్తున్న రాద్ధాంతం, దుష్ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను మంత్రి కోరారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సామాజిక భద్రతా పింఛన్లకు శ్రీకారం చుట్టింది, కాలాను గుణంగా పెంపుదల చేసింది టీడీపీ ప్రభుత్వాలేనన్నారు. పేదలపై చిత్తశుద్ధి ఉన్న తమ ప్రభుత్వం పింఛన్లను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నిస్తుందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా



పింఛను పథకాన్ని తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. దీని కోసం బడ్జెట్‌లో దాదాపు రూ.33 వేల కోట్లను కేటాయించిందన్నారు. గత ఏడాది జూలై 1 నుండి ప్రతి నెల పింఛన్ల కోసం రూ.2,700 కోట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. పింఛను పొందుతున్నవారిలో మరణించిన వారి స్థానంలో భార్యకు వితంతు పింఛనను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఈ విధంగా దాదాపు 1.10 లక్షల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ప్రతినెల 63. 71 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ఎటువంటి పింఛన్లను తొలగించే ప్రయత్నం ఏమాత్రం చేయడం లేదని, గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఆరంచెల వెలిడేషన్ ప్రక్రియ అంటూ దాదాపు 9.56 లక్షల పింఛన్లను రద్దు చేశారన్నారు. ఆ విధంగా రద్దు చేసిన వాటిలో దాదాపు 1.03 లక్షల దివ్యాంగ పింఛన్లు, 14,177 ఆరోగ్య పింఛన్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు.

**దివ్యాంగ పింఛన్ల దుర్వినియోగం**

విభజన వల్ల రాష్ట్రం పలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాధారణ పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.3 వేల నుండి 6 వేలకు, పూర్తిగా వికలాంగులైన వారి పింఛన్లను రూ.5 వేల నుండి రూ.15 వేలకు, దీరకాలిక వ్యాధిగ్రస్తుల పింఛన్లు రూ.5 వేల నుండి 10 వేల వరకు పెంచిదని మంత్రి గుర్తు చేశారు. అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పింఛను పథకం దుర్వినియోగం అవుతున్నదని, గత ప్రభుత్వ హయాంలో ఎన్నో బోగస్ పింఛన్లు మంజూరయ్యాయని, ప్రత్యేకించి ఆరోగ్య, దివ్యాంగుల కేటగిరీలో కొంత మంది అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు క్షేత్ర స్థాయి నుండి పలు ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. ముఖ్యంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, వై.ఎస్.ఆర్.కడప జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీల అనంతరం వారి జిల్లాల్లో అనర్హులైన వారు ఆరోగ్య, దివ్యాంగుల కేటగిరీల్లో పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించి ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారన్నారు. గత పదిహేను ఏళ్ల నుండి దాదాపు 6.00 లక్షల దివ్యాంగ పింఛన్లను ఇస్తుండగా, కేవలం గత ఐదేళ్లలోనే దాదాపు 2.07 లక్షల మందికి నూతనంగా దివ్యాంగుల పింఛన్లను మంజూరు చేశారన్నారు. అనర్హులకు బోగస్ సర్టిఫికెట్లు జారీచేసి పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను దుర్వినియోగం చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ తమ ప్రభుత్వం సర్టిఫికెట్లను పునఃపరిశీలన చేయాల్సినదిగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. గత తొమ్మిది మాసాల నుండి ఎంతో పారదర్శకంగా ప్రణాళికా బద్ధంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 125 కేంద్రాల్లో స్లాట్ లను కేటాయించి మరీ సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనారోగ్యానికి గురైనవారి విషయంలో వైద్యులే వారి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారన్నారు. ఈ విధంగా దాదాపు 7.95 లక్షల మంది సర్టిఫికెట్లను రీ-వెరిఫై చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 5.55 లక్షల మందికి సంబంధించి ప్రక్రియ పూర్తి చేశామని మంత్రి కొండపల్లి తెలిపారు.

**అర్హత ఉంటే పింఛన్ పునరుద్ధరణ**

ఈ వెరిఫికేషన్‌లో దాదాపు 80 వేల మంది అనర్హులను గుర్తించామన్నారు. అయితే వారి అర్హతను బట్టి మరో కేటగిరీలో అర్హులుగా గుర్తిస్తూ కన్వర్ట్ చేస్తున్నామన్నారు. ఈ విధంగా 20 వేల మందిని వృద్ధాప్య పింఛన్ల కేటగిరీలోకి మార్చామన్నారు. అదే విధంగా 2016 ముందు జారీ చేసిన తాత్కాలిక సర్టిఫికెట్ల విషయంలో కూడా ఎంతో ఉదారంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేవలం 40 శాతం పైబడిన అంగవికలులకు కూడా దివ్యాంగ పింఛన్లను కొనసాగిస్తున్నామన్నారు. ఈ రీ-వెరిఫికేషన్లలో అనర్హులుగా గుర్తించిన వారందరికీ నోటీసులను కూడా జారీచేశామని, ఈ తనిఖీల్లో వారిని అర్హులుగా గుర్తిస్తే పింఛనును కొనసాగిస్తామన్నారు. సర్టిఫికెట్ల రీ-వెరిఫికేషన్ విషయంలో ఎవరికన్నా అన్యాయం జరిగిందనుకుంటే వెంటనే సంబంధిత అధికారులకు అప్పీలు చేసుకున్న వెంటనే వారి అర్హతలను మరోసారి పరిశీలించి అర్హత ఉంటే వెంటనే పింఛనను పునరుద్ధరిస్తామని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.

## తప్పులకు తావు లేకుండా

# కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

- రైతులకు ఇచ్చేముందు మరోసారి పూర్తిస్థాయి పరిశీలన
- ఇప్పటికీ వెంటాడుతున్న గత ప్రభుత్వ పాపాలు
- పంపిణీకి సిద్ధంగా 21 లక్షల కొత్త పాస్ పుస్తకాలు
- మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): గత ముఖ్యమంత్రి ఫోటోల పిచ్చితో తన బొమ్మను ముద్రించుకున్న పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎటువంటి తప్పులకు అస్కారం లేకుండా పకడ్బందీగా సమాచారాన్నంతా క్షుణ్ణంగా పరిశీలించి ప్రింట్ చేయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అమరావతిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని, ఇంతవరకు తప్పులతో ఒక్క పాస్ పుస్తకం కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, ఇందు కోసం 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మంచి ఉద్దేశ్యంతో రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని కోరారు.

**అపోహలు వద్దు**

కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో 50 శాతం పుస్తకాల్లో తప్పుల తడకలే ఉన్నాయంటూ ఒక పత్రికలో వచ్చిన వార్తలో వాస్తవం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో హడావిడిగా చేసిన రీ సర్వే కారణంగా చాలా తప్పులు దొర్లాయని, వారిచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లోనూ ఆ తప్పులు ఉన్నాయని చెప్పారు. అయితే వీటిని సరి చేసేందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రీ సర్వే జరిగిన 6688 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 2 లక్షల 79 వేల అర్జీలు వచ్చాయని, వాటన్నంటినీ వంద శాతం పరిష్కరించామని చెప్పారు. అంతేకాక ఆ తర్వాత 17,600 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, వాటిల్లో వచ్చిన లక్షా 85 వేల అర్జీలను కూడా పూర్తిగా పరిష్కరించామని చెప్పారు. వీటి తర్వాత ఇంకా తమ భూముల వివరాలకు సంబంధించి, పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులకు సంబంధించి ఎవరైనా భూ యజమానులు ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు నాలుగు నెలల సమయాన్ని కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమయంలో రైతులు, భూ యజమానుల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి రికార్డులను లైవ్ వెబ్‌ల్యాండ్‌లో సరి చేసినట్లు చెప్పారు. ఆ లైవ్ వెబ్ ల్యాండ్‌లో ఉన్న డేటానే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో ముద్రించినట్లు చెప్పారు. ముద్రణ అయిన తర్వాత కూడా మరోసారి జాయింట్ కలెక్టర్ కార్యాలయ స్థాయిలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో వివరాలు లైవ్ వెబ్‌ల్యాండ్ డేటా ప్రకారం ఉన్నాయో లేవో క్షుణ్ణంగా పరిశీలన చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ తుది దశలో ఉందని మంత్రి అనగాని చెప్పారు.

**రైతులకు ఆందోళన వద్దు**

కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి కొత్త పాస్ పుస్తకాలు ముద్రించి ఇస్తామన్నారు. పాస్ పుస్తకాలు ఇచ్చిన తర్వాత కూడా వాటిల్లో ఏవైనా మార్పులు కావాలని భూ యజమానులు కోరుకుంటే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి ఉచితంగా చేసి పెడతామని, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు. జాయింట్ ఎల్పీఎమ్ ల సబ్ డివిజన్‌కు సంబంధించి ఇప్పటికే లక్షకు పైగా అభ్యర్థనలను ఎటువంటి ఫీజు తీసుకోకుండా పరిష్కరించినట్లు చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకంపై ఫోటో సక్రమంగా ఉందా లేదా అనే విషయాన్ని పంపిణీకి ముందుగానే గుర్తించి జాయింట్ కలెక్టర్లు కొత్త ఫోటోను ముద్రించి ఇస్తారని చెప్పారు. పేర్లు, జెండర్ తప్పులు ఉంటే వాటిని కూడా ముందుగానే సరి చేస్తున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం అందిన తర్వాత రైతులు ప్రభుత్వానికి అభ్యర్థించినా వాటి మార్పులు ఉంటాయని చెప్పారు.

**రుణాలు పొందేందుకు ఆటంకం లేదు**

రైతులు రుణాలు పొందేందుకు పట్టాదారు పాస్ పుస్తకంతో పని లేదని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి బ్యాంకర్‌కు లైవ్ వెబ్ ల్యాండ్ లోన్ చార్జ్ మాడ్యూల్ అందుబాటులో ఉంటుందని, దాని ద్వారా మాత్రమే రుణాలు ఇస్తారని, అందులో నిజమైన భూ యజమాని ఎవరో తెలిసి పోతుందని, రుణాలు పొందేందుకు పట్టాదారు పాస్ బుక్‌లతో పని లేదని చెప్పారు. కౌలు రైతుల పేర్లు పట్టాదారు పాస్ పుస్తకాల్లో యజమానులుగా ప్రింట్ అయ్యాయనడంలో అర్థంలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై యజమాని పేరు 1బి(ఆర్వోఆర్) మాస్టర్ నుండి ప్రింట్ అవుతుందని, ఆర్వోఆర్‌లో కౌలుదారుల పేర్లు ఉండవని, కాబట్టి వారి పేర్లు పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించే అవకాశమే లేదన్నారు. రైతుల శ్రేయస్సుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగనీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- నాలుగు విడతల్లో అందజేత
- ఆయా రేషన్ దుకాణాల వద్ద పంపిణీ
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): ప్రజలకు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆ విధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు.

**కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్‌కి అప్రూవల్ ఇచ్చామని, కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డులపై కసరత్తు చేశామన్నారు. చిట్టచివరి వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్‌ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేసబిలిటీ సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్‌ను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు.

**నాలుగు విడతలుగా..**

ఆగస్టు 25 నుంచి విడతల వారీగా ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు. మొదటి విడతగా 25న 9 జిల్లాల్లో– విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలు, రెండో విడత 30న 4 జిల్లాలు –చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, మూడో విడతగా వచ్చే నెల 6 నుంచి 5 జిల్లాలు– అనంతపురం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, నాలుగో విడతగా వచ్చే నెల 15 నుంచి 8 జిల్లాలు– బాపట్ల, పల్నాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేపడతామన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో యాప్ ఏర్పాటు చేసామని, అంతేకాకుండా డాష్ బోర్డు ద్వారా స్మార్ట్ కార్డు వివరాలు కూడా చూడొచ్చన్నారు. వలస వెళ్లిన వారు నమోదు చేసుకున్న రేషన్ షాపు వద్దనే స్మార్ట్ కార్డు తీసుకోవాలని, ఇప్పటికే రేషన్‌ను ఎక్కడైనా తీసుకునే విధంగా పోర్టబులిటీ అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

## మద్యం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామి విచారణ



తిరుపతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం, మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణ స్వామిని శుక్రవారం సిట్ అధికారులు విచారించారు. ఆరు గంటల పాటు కొనసాగిన విచారణలో సిట్ అధికారుల ప్రశ్నలకు నారాయణ స్వామి దాటవేసినట్లు తెలుస్తోంది. 'నాకేం తెలీదు.. ఫైవాళ్లకే అంతా తెలుసు' అంటూ సిట్ అధికారులకు నారాయణ స్వామి సమాధానాలు ఇచ్చారు సిట్ వేసిన అనేక ప్రశ్నలకు తనకేం తెలీదనే సమాధానాలిచ్చారు. మద్యం పాలసీలో మార్పులు, మద్యం ఆర్డర్స్‌లో ఆన్‌లైన్ విధానం తొలగింపు వంటి అంశాలపై సిట్ ప్రశ్నల వర్షం కురిపించింది. అన్ని ప్రశ్నలకూ తనకేమీ తెలియదనే నారాయణ స్వామి చెప్పారు. మద్యం ఆర్డర్లకు ఆన్‌లైన్ విధానం పక్కన పెట్టిన అంశంపైనా నారాయణ స్వామి నుంచి సమాధానం రాలేదు. డిజిటల్ చెల్లింపులు పక్కన పెట్టాలని ఎవరూ ఒత్తిడి తెచ్చారన్న ప్రశ్నలకూ తనకు సంబంధం లేదని పై వాళ్ల నిర్ణయమని చెప్పారు నారాయణ స్వామి. మద్యం పాలసీ రూపకల్పన మొదలుకుని.. అమ్మకాల వరకు తనకేం సంబంధం లేదని పై స్థాయి నిర్ణయాలని చెప్పారు. రాజ్ కసిరెడ్డితో సహ ఇతరులు ఇచ్చిన సమాచారంతో సేకరించిన ఆధారాలను ముందు పెట్టి నారాయణ స్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు. అయితే ఆయన సరైన సమాధానాలు చెప్పక పోవడంతో మరోసారి విచారించే అవకాశాలు ఉన్నాయి.

# సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యం

**- విధిగా వసతి గృహాల తనిఖీలు**
**- మెరుగైన పనితీరు కోసం మూడు గ్రూపులుగా విద్యార్థుల వర్గీకరణ**
**- వసతి గృహాలపై తల్లితండ్రుల్లో నమ్మకం పెంచాలి**
**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

తిరుపతి (చైతన్యరథం): సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రీజనల్ కాన్ఫరెన్స్ లో మంత్రి డా. స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ.... డైట్, వసతి గృహాల మరమ్మతుల బిల్లులను సకాలంలో అప్‌లోడ్ చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల తనిఖీలను విధిగా చేపట్టాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ సహాయ సంక్షేమ అధికారులను మంత్రి ఆదేశించారు సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులు తమ చదువుల్లో మెరుగైన పనితీరు కనబరిచేందుకు మూడు గ్రూపులుగా వర్గీకరించాలన్నారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, వారి అభ్యున్నతికి శాఖలోని అధికారులు అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేశామన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో



రాష్ట్రంలో నూతనంగా హస్టల్ భవనాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

**నాణ్యమైన బియ్యం**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్లాణ్ సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నా మన్నారు. ఇంటర్‌లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్నామన్నారు. మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడటంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హస్టల్‌లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్ లను మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, తాజాగా తిరుపతిలో నిర్వహించామన్నారు. సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు.. నవోదయ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు, అలాగే ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు కూడా రాసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు సంక్షేమ హాస్టల్లపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారిచే తన సమక్షంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎంఓయు కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు.

**నిరంతర పర్యవేక్షణ**

సంక్షేమ వసతి గృహాల్లో జరగరాని సంఘటనలు ఏవైనా జరిగితే వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా అలాంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు వీలుంటుందన్నారు. ఆడపిల్లల హాస్టల్‌లో అత్యవసర మరుగుదొడ్లను హాస్టల్లోపలే ఏర్పాటు చేయాలని, అలాగే రెండు డస్ట్ బిన్లను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. తిరుపతిలో స్టడీ సర్కిల్ ని తిరిగి ప్రారంభిస్తామన్నారు. తిరుపతి బైరాగి పట్టెడలో ఉన్న నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాష పై ఎనిమిది నెలల పాటు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఎక్కువమంది విద్యార్థులు ఉంటే వాటిని రెసిడెన్షియల్ పాఠశాలలుగా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారన్నారు. హాస్టల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలని, సాంఘిక సంక్షేమ హాస్టల్ లోని వంట వారికి కూడా రెండు రోజులపాటు వంటపై శిక్షణ ఇస్తున్నామన్నారు. తమ శాఖలో కొత్త సంస్కరణలు చేపడుతున్నందున అన్ని అంశాల్లో నాణ్యమైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.ఈ సదస్సులో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం నాయక్, డైరెక్టర్ బి.లావణ్య వేణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత అధికారులు, ఏఎస్ డబ్ల్యూఓ లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీపై బుద్ధిలేని భూమన విషప్రచారం

**● చైర్మన్‌గా ఉన్నప్పుడు అడ్డగోలుగా దోపిడీ**
**● చేసిన పాపాలు మరిచి నేడు నంగనాచి కబుర్లు**
**● రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి**
**● చట్టం ముందు దోషిగా నిలబెడతాం**
**● బయో డైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్**

తిరుపతి (చైతన్యరథం): టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అక్రమంగా రూ. వందల కోట్లు సంపాదించారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర బయో డైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ విమర్శించారు. తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీటీడీని అడ్డగోలుగా దోచుకున్న భూమన తప్పించుకోలేరన్నారు. ఆయన్ను చట్టం ముందు దోషిగా నిలబెడతామని చెప్పారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమెల్యే, టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, వైసీపీ కరపత్రిక సాక్షి పత్రిక తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏదో జరిగిపోతోందని రోజూ దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారన్నారు.

**గోబెల్స్ ప్రచారం**

ఏదో ఒక చిన్న విషయాన్ని పట్టుకొని, దేవస్థానంలో అపచారం జరిగిపోతోందని, గోబెల్స్ ప్రచారం లాగా ఒకటికి పది సార్లు చెబితే జనం నమ్ముతారనే పిచ్చి భ్రమతో టీడీపీ మీద, టీటీడీ మీద భూమన నోరు పారేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి దేవస్థానంలో చేసిన దాష్టీకాలకు విసిగిపోయే, తిరుపతిలో ప్రజలు ఎప్పుడూ, ఎవరినీ ఓడించనంత చిత్తుగా ఓడించినా భూమనకు విషయం అర్థం కావటం లేదు. టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో కరుణాకర్ రెడ్డి చేసిన అరాచకాలను, దుర్మార్గాలను, పాపాలను వివరించాలంటే చాంతాండత జాబితా ఉంటుంది. 2023 సెప్టెంబర్‌లో కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా రాగానే బోర్డు సమావేశాల తీర్మానాలను, నిధుల మంజూరు వివరాలను వెబ్ సైట్‌లో పెట్టడం ఆపేసి పారదర్శకతకు తిలోదకాలిచ్చారు. చైర్మన్ అయిన మూడు నెలల్లోనే



రూ.1233 కోట్ల కాంట్రాక్ట్ పనులను బడ్జెట్‌కు విరుద్ధంగా ఆమోదించుకుని వందల కోట్ల రూపాయల కమీషన్లు కొట్టేశారు. అప్పటి టీటీడీ ఈవో దర్మారెడ్డి వాళ్ల మనిషే కావటంతో పాలనాపరమైన అనుమతులతో నిధులు విడుదల చేయించుకున్నారు. అదనపు ఖర్చుకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కూడా తీసుకోలేదు. టీటీడీ 2023-24 బడ్జెట్ రూ.4411 కోట్లు. అందులో ఇంజనీరింగ్ పనులకు కేటాయించింది కేవలం రూ.300 కోట్లు. మరి అదే ఏడాది సెప్టెంబర్ లో కరుణాకర రెడ్డి చైర్మన్ కాగానే రూ.1233 కోట్ల కాంట్రాక్టులను ఎలా కేటాయింపచేసుకొన్నారు? బడ్జెట్‌లో ఆ సంవత్సరం అదనపు ఖర్చుకి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే పనులు చేసేసారు? మరి బడ్జెట్ లో ఏయే ఖర్చులను తగ్గించి చూపారు. ఆర్థిక సంవత్సరం ఇంకొక నాలుగు నెలల్లో ముగిసిపోతుంటే, కొత్తగా వచ్చే నిధులేమీ లేకుండా రూ.1233 కోట్ల వర్కులు ఎలా పిలిచారో భూమనకే తెలియాలి. అలాంటి భూమన కూడా నేడు నైతికత, అవినీతి అంటూ ఉపన్యాసాలు ఇవ్వటం హాస్యాస్పదం. పది శాతం కమీషన్ల కోసం విచ్చలవిడిగా సత్రాలు కూల్చేశారు.. తిరిగి కట్టించారు. టీటీడీ చైర్మన్‌గా కరుణాకర్ రెడ్డి..తన కొడుకు ఎన్నికల కోసం నిధుల్ని యిలా దుర్వినియోగం చేస్తుంటే, అడ్డుకోవాల్సిన ఈఓ ధర్మారెడ్డి తందానా అంటూ వంత పాడటంతో దేవుడి సొమ్మును యథేచ్ఛగా దోచుకున్నారు. సమాచార హక్కు చట్టం పరిధిలోకి టీటీడీ రాదంటూ మీకు మీరే చెప్పేసుకుని దోపిడీకి పాల్పడ్డారు.

**అంతా రహస్యమే..**

టీటీడీ వెబ్‌సైట్‌లో 2021-22 వివరాలు మాత్రమే కనిపిస్తున్నాయి. 2022- 23లో, 2023-24 లో ఏయే ఇంజనీరింగ్ వర్క్‌కి అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు ఇచ్చారో ప్రజలకు తెలియకుండా చేశారు. టీటీడీ బోర్డు తీర్మానాలను సైతం 2023 ఏప్రిల్, జూన్ వరకు మాత్రమే వెబ్‌సైట్‌లో ఉంచారు. కరుణాకర్ రెడ్డి చైర్మన్‌గా వచ్చిన తర్వాత రూ.1233 కోట్ల వర్కులకు టెండర్లు పిలిస్తే.. వాటి వివరాలు ప్రజలకు కనిపించకుండా దాచి పెట్టేసారు. ఇంత పారదర్శకంగా టీటీడీ పాలనా వ్యవహారాలు చూసిన కరుణాకర్‌రెడ్డి.. నేడు టీటీడీ పాలన గురించి మాట్లాడుతున్నారని విజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు.

తిరుపతిలో పారిశుద్ధ్య పనుల కోసం టీటీడీ నిధులు ఇస్తామని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఇది నిబంధనలకు విరుద్ధం కాదా. తిరుపతి శానిటేషన్‌కు టీటీడీకి సంబంధం ఏమిటి. ఆ వంకతో కరుణాకర్‌రెడ్డి, ఆయన తనయుడు దోచుకునే ఎత్తుగడ కాక మరేమిటి. కేవలం ఏదో ఒక కాంట్రాక్ట్ పేరుతో శ్రీవారి సొమ్ము దోచుకోవటమే రుణాకర్ రెడ్డి ఎత్తుగడ అని దీనిని బట్టి తెలియడం లేదా. అలాంటి కరుణాకర్‌రెడ్డి కూడా సుపరిపాలన అంటూ నంగనాచి కబుర్లు చెప్పటం వింతల్లోకెల్లా పెద్ద వింతగా విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

**నెయ్యి రివర్స్ టెండరింగ్..**

ఇక రివర్స్ టెండరింగ్‌ని అడ్డం పెట్టుకొని నెయ్యి కాంట్రాక్ట్‌ల్లో అడ్డంగా దోచుకున్నది వాస్తవం కాదా. మీకు కావాల్సిన ఒక ఏడెనిమిది సంస్థలను పెట్టుకొని వాటికే ఎల్ -1, ఎల్-2 అంటూ మార్చి మార్చి కాంట్రాక్ట్‌లు ఇస్తూ, అయిదేళ్లపాటు టీటీడీ టెండరింగ్ వ్యవస్థనే నాశనం చేసారు కదా? మార్కెట్ రేటు కంటే టీటీడీ కి సరఫరా చేసే నెయ్యిని ధర తక్కువ చేసి తీసుకొంటూ, కేజీకి ఇంత అని కమీషన్ల రూపంలో దోచుకున్నారు. ఇక తిరుపతిలో టీడీఆర్ బాండ్ల స్కాం అయితే దోపిడీకి పరాకాష్ట. టీడీఆర్ కుంభకోణాల గురించి తిరుపతిలో ఎవరిని అడిగినా చెబుతారు. తిరుమల దేవస్థానం బడ్జెట్ ని వైసీపీ ఎలెక్షన్ బడ్జెట్ లాగా మార్చేసారని విజయ్‌కుమార్ దుయ్యబట్టారు.

**రాజకీయాలకు, అవినీతికి మొదటి స్థానం**

2019-24 మధ్యలో టీటీడీలో కచ్చితంగా దేవుడికి రెండో స్థానమే ఇచ్చిన మీరు రాజకీయాలకు, అవినీతికి మొదటి స్థానం ఇచ్చారు. టీటీడీ చైర్మన్‌గా రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన మీరు.. ఎమ్మెల్యేగా కూడా ఉంటూ రాజకీయ ప్రసంగాలు ఎలా చేశారు. ఓట్లు ఎలా అడిగారు? తప్పు కదా... అది ఎంతమాత్రం నైతికం కాదు కదా? ఈ విధంగా టీటీడీ చట్టాన్ని కూడా ఉల్లంఘించారు. ఇన్ని ఘోరాలు చేసిన మీరు ప్రజా కోర్టులో తప్పించుకో లేరు. పైన దేవదేవుడు వెంకటేశ్వరుడి కోర్టులో కూడా తప్పించుకోలేరని విజయ్‌కుమార్ అన్నారు.

**ఇంత ఆస్తి ఎలా సంపాదించారు..**

కరుణాకర్‌రెడ్డికి నేడు ఇన్ని వందల కోట్ల ఆస్తులు ఎలా సమకూరాయి. రూ.కోట్ల విలువైన ఆస్తులు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలి. పరిశ్రమలు పెట్టారా.. కాంట్రాక్ట్‌లు చేశారా.. ఎలా సంపాదించారు ఇన్ని వందల కోట్లు. ఆ రహస్యం చెబితే అందరికీ ఎలా సంపాదించాలో చెప్పి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేద్దాం అని విజయ్‌కుమార్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. టీటీడీ ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు కష్టంతో పైకొచ్చిన వ్యక్తి. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఆయన్ను విమర్శించే అర్హత భూమనకు లేదని స్పష్టం చేశారు.

కరుణాకర్‌రెడ్డి గతంలో ఆర్ఎస్‌యూ (రాడికల్ స్టూడెంట్ యూనియన్)లో ఉన్నప్పుడు తిరుమల శ్రీవారిని నల్లరాయి అంటూ ఎంతో ఉద్రేకంతో ఊగిపోయి మాట్లాడేవారు. నేడు ఆ నల్ల రాయి ద్వారానే వందల కోట్ల రూపాయిలు వెనకేసుకున్నారు. ఆయనలాగా మెమెవ్వరం స్వామిని మోసం చేసి బతకటంలేదు. వాస్తవానికి సీఎం చంద్రబాబు పాలనలో తిరుమలలో నేడు పూర్తి ఆధ్యాత్మిక భావన వెల్లివిరుస్తోంది. పూర్తి పారదర్శకతతో, పవిత్రతతో ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా అన్నీ నడుస్తున్నాయి. చేసిన పాపాలన్నీ చేసిను కరుణాకర్‌రెడ్డి నేడు తిరుమల అపవిత్రమవుతోందంటూ నిత్యం విషప్రచారం చేస్తున్నారు. తిరుమల వేంకటేశ్వరుడికి ఇంత ద్రోహం చేసిన కరుణాకర్‌రెడ్డికి ఆ దేవదేవుడు తగిన శిక్ష విధిస్తాడని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

# పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయ నిధి

**●నర్సీపట్నంలో రూ.12 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం (చైతన్యరథం): పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయ నిధి అని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని 18 మందికి రూ.12 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఒకే రోజు నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన 18 చెక్కులు, మొత్తం రూ.12 లక్షలు చెక్కులు రూపంలో అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 3, నాతవరం మండలానికి 5, మాకవరపాలెం 4, నర్సీపట్నం మండలం, మున్సిపాలిటీకి 6 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... "ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోంది. సంవత్సర కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 59 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు 46 లక్షల రూపాయల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారింది. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.

# ప్రజా అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**●అధికారులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచన**



కొవ్వూరు (చైతన్యరథం): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ శాసనసభ్యులు వారికి 12 వినతి పత్రాలు – హెల్త్ పింఛన్లు ఇప్పించాలని, రెవిన్యూ సమస్యలు, కొవ్వూరు నుండి జంగారెడ్డిగూడెం వయా తాళ్లపూడి, కొయ్యలగూడెం మీదుగా బస్ సర్వీసులు నడపాలని, కొవ్వూరు పట్టణంలోని మెరకవీధిలో ట్యాంక్ వద్ద జీఎన్‌టీ రోడ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, కొవ్వూరు మరియు కొవ్వూరు రూరల్‌లో ఇళ్లస్థలాలు ఇప్పించాలని, మల్లవరం, ధర్మవరం రైతులు రీ సర్వే కోరుతూ వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆడపడుచులపై దుష్ప్రచారంపై దారుణం : కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): దైవ దర్శనానికి వెళ్లిన ఆడపడుచులపై దుష్ప్రచారం చేసి అసహ్యంగా మాట్లాడడం దారుణమని, అటువంటి వ్యక్తిని ఏ ఆడపడుచులూ క్షమించరని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. స్థానిక 80 అడుగుల రోడ్డులో గల జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒక స్త్రీని అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు పాల్పడడం తోక రాజకీయ నాయకునికే చెల్లిందని అన్నారు. చింతాడ రవికుమార్ చేసిన దుష్ప్రచారాలు తప్పని రుజువయ్యాయని అన్నారు. భగవంతుని సన్నిధిలో ఉన్నవారిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం, ఫోటోలను మార్ఫింగ్ చేసి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం క్షమించరాని నేరమన్నారు. ఆడపడుచులపై నీచంగా మాట్లాడిన చింతాడను వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. కేజీబీవీ ప్రిన్సిపాల్‌పై తమకు ఫిర్యాదులు అందాయని... వాటిని ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. వారు విచారించి, తదుపరి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు 25 కేజీల బియ్యం పంపిణీ

**● జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందజేసిన జ్యోతుల నెహ్రూ, నవీన్**



జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో శ్రీ శక్తి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాలకు సంబంధించిన 1740 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... ఆటో కార్మికులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఆటో కార్మికులకు చిరు సహాయం అందించాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అందించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రభుత్వం ద్వారా మూడు సెంట్లు ఇళ్ల స్థలం అందించడం జరుగుతుందన్నారు. ఆటో కార్మికులకు ఆటోలు నిలుపుదల చేసుకునేందుకు స్థలం, ఆఫీసు ఏర్పాటు చేసుకోవడానికి కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... జ్యోతుల నవీన్ ఇస్తున్న ఈ సాయం తాత్కాలిక ఉపశమనం అని మీకు ప్రభుత్వ ద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మీకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట గోకవరం రోడ్డులోని మినీ ఇండస్ట్రియల్ పార్కులో అర్హులైన వారికి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తానని నీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుంటానని ఎమ్మెల్యే నెహ్రూ హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఆటో వద్దకు వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 100 బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న చీఫ్ విప్ జీవీ దంపతులు

**● నూజెండ్ల మండలం కమ్మవారిపాలెంలో లబ్ధిదారులతో సమావేశం**



వినుకొండ (చైతన్యరథం): పేదరికం నిర్మూలనలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4లో భాగంగా 100 బంగారుకుటుంబాలను దత్తత తీసుకున్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు. అందులో భాగంగా నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం గ్రామంలో ఎంపిక చేసిన 60 కుటుంబాల లబ్ధిదారులతోనూ శుక్రవారం వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ ఓకే అన్న విప్ జీవీ సెంటు పొలం గానీ, గజం జాగా గానీ ఏమీ లేని నిరుపేద ఎస్టీ కుటుంబాల్లో వెలుగు కోసం ఈ చొరవ తీసుకున్నామన్నారు. పిల్లల ను చదివించుకోవడం, చివరకు వారికి బట్టలు కొనేందుకు కూడా స్థోమత లేని వారిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆదుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కమ్మరిపాలెంలో 60 కుటుంబాలు, మిగిలిన వారిని వినుకొండ పట్టణంలో చెంచులు, యానాదులు, ఇతర వర్గాల నిరుపేదల నుంచి ఎంపిక చేస్తామని తెలిపారు. పేదరికంలో ఉన్న కుటుంబాలకు ఒక చేయి అందించి పైకి తీసుకుని వచ్చే ఈ ప్రయత్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబే తనకు ఆదర్శమన్నారు. కుటుంబాలకు చేయూత, పిల్లలకు చదువులు, ఇళ్లు లేని వారికి ప్రభుత్వ సహకారంలో ఇంటి నిర్మాణం అన్నీ చేపడతామ న్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు పేరుతో కమ్మరివారిపాలెంలో కాలనీ నిర్మించి ఇస్తామన్నారు. పిల్లల్ని సకాలంలో స్కూల్‌కు తీసుకుని వెళ్లేందుకు శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఒక ఆటో కూడా అందిస్తామని తెలిపారు. ఆ కుటుంబాలు మొత్తాన్ని ఆర్థిక స్వాతంత్రంతో సంతోషంగా జీవించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. అది సాకారమైన రోజు వ్యక్తిగతంగా తమకు కూడా ఆత్మ సంతృప్తిగా అనిపిస్తుందని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా స్వీకరిస్తున్నామన్నారు. తమలానే ఇలా బంగారు కుటుంబాల దత్తతకు ముందుకు వచ్చిన వారందరికీ అభినందనలు తెలిపారు. సదాశయంతో అంతా ఇలా కలసికట్టుగా ముందకు సాగితే రాష్ట్రంలో వేగంగా పేదరికం నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వం, శివశక్తి ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలా వారికి అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సతీమమి, శివశక్తి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి కమ్మరివారిపాలెం ఎంపిక చేసిన బంగారుకుటుంబాల పరిస్థితులు చూసినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి అవకాశం ఇచ్చారని అనిపించిందన్నారు. ఇలాంటి కాలనీలకు వచ్చినప్పుడు అసలైన కష్టాల గురించి వీలు కలుగుతుందన్నారు. పీ-4 ద్వారా వారికి మేలు చేసే అవకాశం రావడం ఎంతో సంతృప్తిని కూడా ఇస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబాలతో మాట్లాడినప్పుడు వారి అవసరాలన్నీ రాసుకున్నామని, రానున్న రోజుల్లో వాటికి తగినవిధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ఇలాంటి కార్యక్రమం పెట్టినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న వారంతా సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలుగా ఎంపికైన వారంతా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, లీలావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు 25 కేజీల బియ్యం పంపిణీ



పలాస (చైతన్యరథం): స్థానిక కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి స్థాయికి తీసుకువెళ్లడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు రూ.2 కోట్ల వ్యయంతో ప్రభుత్వం సమకూర్చిన ల్యాప్రోస్కోపీ సర్జరీ పరికరాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో 10 డయాలసిస్ బెడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఏపీట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్, నాయకులు గాలి కృష్ణారావు, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్‌గుప్తా, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, ఎం.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి గణపతిని దర్శించండి

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ని కలిసి సితార సెంటర్, విజయవాడలో నెలకొల్పబడే 72 అడుగుల కార్యసిద్ధి మహాశక్తి గణపతిని దర్శించడానికి రావాలని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్మన్ దూండీ రాకేష్ దూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు కోరారు. వినాయక చవితి సందర్భంగా దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పబడే 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి స్వామి వారిని దర్శించాలని కోరడం జరిగింది. ఈ మహోత్సవానికి మీ కుటుంబం, మిత్రులతో కలిసి విచ్చేసి శ్రీ మహాగణపతి ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

# స్త్రీ శక్తి పథకం ప్రతి మహిళకు ఆశీర్వాదం

**●మహిళతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): మహిళల శ్రేయస్సు, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమలు స్థితిని తెలుసుకోవడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం గుంటూరు పల్నాడు బస్ స్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి నేరుగా ముచ్చటిస్తూ... “ఈ పథకం ద్వారా మీకు కలుగుతున్న లాభాలు ఏమిటి? ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి?” అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరావుపేటకు వెళ్ళే పల్లె వెలుగు బస్సులో స్వయంగా ఎక్కి, మహిళలతో పాటు కూర్చుని ప్రయాణించి, వారి అనుభవాలను తెలుసుకున్నారు.

**మహిళలు ఎమ్మెల్యే గళ్ళా మాధవితో మాట్లాడుతూ...**

స్త్రీ శక్తి పథకం వలన మా ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఇప్పుడు భయపడకుండా, స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతున్నాం. ఇది మాకు నిజంగా ఎంతో ఉపశమనం కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మహిళలతో మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం ప్రతి మహిళకు ఒక రక్షణ కవచంలా మారింది. ఆర్థిక భారం తగ్గి, భద్రతతో కూడిన ప్రయాణం చేయగలగడం ఈ పథకం ప్రధాన విజయంగా చెప్పుకోవచ్చు. ఇది కుటుంబానికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మహిళల సాధికారతకు దోహదపడుతోంది. గ్రామీణం నుండి పట్టణం వరకు మహిళలు ధైర్యంగా బయటికి వచ్చి స్వేచ్ఛగా ప్రయాణించేందుకు ఇది తోడ్పడుతోంది. ప్రతి మహిళకు భరోసా కలిగించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. సాధారణ ప్రజల సమస్యలు వినడం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం నా ప్రధాన ధ్యేయం. భవిష్యత్తులో ఈ పథకం ప్రయోజనాలను మరింత విస్తరించి, మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంతో చర్చిస్తాం” అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళలతో నేరుగా మమేకమై, వారి అనుభవాలను విన్న తీరు ప్రజల్లో విశేష స్పందన లభించింది. సాధారణ ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రజాప్రతినిధిగా గళ్ళా మాధవి శైలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# చిత్ర పరిశ్రమ ‘పునాదిరాళ్ల’లో ఒకరు చిరంజీవి

**●కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేసి చిరంజీవికు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ... నేటి యువత చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని అనడానికి చిరంజీవిను ఆదర్శమని నేటి యువత గ్రహించాలని పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకొని ప్రేక్షకుల మన్నలను పొందాలని తెలిపారు. చిత్ర పరిశ్రమలోనూ, అభిమానులకు, ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిరంజీవి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఏపీఐడిసి చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగోపు నాగేశ్వరరావు, చెన్నంశెట్టి చక్రపాణి(రిటైర్డ్ ఎస్పీ) రాగం సదాశివరావు, మేకల బాబురావు, ఎద్దల రమేష్, తోట అక్కి, గుర్రాల రంగారావు, పోగుల చంటి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకంతో మహిళల్లో వెల్లివిరిసిన ఆనందం



అనకాపల్లి పట్టణం (చైతన్యరథం): ‘స్త్రీ శక్తి పథకం’ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర గవర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర తెలిపారు. అనకాపల్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి తుని వరకు వెళ్తున్న బస్సులో జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిణి ప్రవీణతో కలిసి ఆయన ప్రయాణించారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై మహిళలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారని సురేంద్ర తెలిపారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృషి

**●దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు వినతులు**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (RoBs), రోడ్ అండర్ బ్రిడ్జ్ (RuBs) నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చిన లెవెల్ క్రాసింగ్ నెం.316 (విజయవాడ – గుణదల స్టేషన్ల మధ్య ), లెవెల్ క్రాసింగ్ నెం.147 (రాయనపాడు – కొండపల్లి స్టేషన్ల మధ్య), లెవెల్ క్రాసింగ్ నెం.148 (విజయవాడ – రాయనపాడు స్టేషన్ల మధ్య), లెవెల్ క్రాసింగ్ నెం.8 (విజయవాడ –గుడివాడ లైన్, గుణదల సమీపంలో)లకు త్వరగా టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో శుక్రవారం రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యలను తక్షణం పరిష్కరించి... పలు లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. అలాగే చారిత్రాత్మకమైన ప్రదేశం, గేట్ వే ఆఫ్ అమరావతిగా వున్న మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రైల్వేస్టేషన్‌ను అమృత భారత్ 2.0 కింద ఆధునీకరించాలని కోరారు. లక్ష మంది జనాభా వున్న కొండపల్లి రైల్వే స్టేషన్‌లో ఉన్న సదుపాయాలు పరిమితంగా ఉండటంతో, స్టేషన్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రస్తుతం కొండపల్లి స్టేషన్‌లో 366 మీటర్ల పొడవు ఉన్న ప్లాట్‌ఫాం మాత్రమే వుందని, అందులో 136 మీటర్లు హై లెవెల్, మిగతా 230 మీటర్లలో లెవల్ ప్లాట్‌ఫాంగా వుండటంతో ప్రయాణికుల రైళ్ల ఎక్కటానికి, దిగటానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయాణికులు సౌకర్యంగా బోగీల్లో ఎక్కే విధంగా ప్లాట్‌ఫాంను విస్తరించటంతో పాటు ప్రయాణీకులకు అవసరమైన మౌలిక సుదపాయాలు కూడా కల్పించాలని కోరారు. అమృత భారత్ 2.0 కింద కొండపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరిస్తే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, జిల్లాల నుంచి అమరావతి రావాలనుకునే ప్రజలకు ఎంతో సౌకర్యంగా, దగ్గర మార్గంగా వుంటుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన అభ్యర్థనలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు.

# బుడమేరుపై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు : బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): బుడమేరు పొంగుతుందని సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం కండ్రిక వద్ద నుంచి గుణదల 33 తూముల వరకు బుడమేరు కాలువలు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వర్షాకాలంలో బుడమేరు కాలువల్లోకి ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా భారీగా వరదనీరు వచ్చి చేరడంతో సింగనగర్ ప్రాంతం వరద ముప్పును ఎదుర్కొన్న సంగతి తెలిసిందే అని అన్నారు. ఆ సమయంలో కృష్ణానదిలోకి నీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవడం, కాలువల్లో గండ్లు పడటం వల్లే ముంపు పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బుడమేరుకు వరదలు వచ్చాయన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే ఊహించని రీతిలో వరదలు వచ్చినా, ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే చర్యలు తీసుకుని బుడమేరు కాలువల ఆధునికీకరణ చేపట్టారని తెలిపారు. భవిష్యత్తులో క్లౌడ్ బరస్ట్ జరిగినా, ఎన్ని పెద్ద వర్షాలు పడినా బుడమేరు పొంగే పరిస్థితి లేదని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

# పరిశుభ్ర, ఆరోగ్యంపై అవగాహన కల్పించండి

**●స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంకండి : టీడీపీ శ్రేణుల సమావేశంలో తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): విద్యా సంస్థలు, గృహ సముదాయాలు, పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని టీడీపీ కేడర్‌కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. మీ ప్రాంతాల్లో పాఠశాలలు, ఇతర సముదాయాల్లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై అవగాహన కల్పించాలని సూచించారు. చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతున్నందుకు జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఎక్కువ మంది బాధ పడుతున్నారని తెలిపారు. ప్రతి రోజూ వేడి నీళ్లు తాగాలని, తల్లిదండ్రులు కూడా వీటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సూచించారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు చిన్నారులకు స్వచ్ఛత, ఆరోగ్యంపై ప్రతి రోజూ వివరిస్తూ ఉంటే అదే క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ శ్రేణులు ముందుండాలని సూచించారు.

# ప్రకృతి సేద్యం... పర్యావరణ హితం...

బాపట్ల (చైతన్యరథం): జిల్లాలో వ్యవసాయరంగంలో ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా వినియోగిస్తుండటంతో పంట ఉత్పత్తులు నాణ్యత లోపించడంతో పాటు పర్యావరణం కలుషితమవుతోంది. పెట్టుబడి వ్యయం పెరిగి రైతులకు పంటల సాగు లాభసాటిగా లేదు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రకృతి వ్యవసాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. అధికారులు రైతులను చైతన్యవంతుల్ని చేసి ప్రకృతి సేద్యం వైపు నడిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సేంద్రియ సాగు పెరిగింది. ప్రస్తుతం 91,910 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున బయోరిసోర్స్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రకృతి సేద్య విధానంలో పంటల సాగుకు అవసరమైన ఘన జీవామృతం, ద్రవజీవామృతం, కషాయాల తయారీలో శిక్షణతో పాటు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు.

# రైతులకు బాధ్యతగా సేవలందించాలి

పుంగనూరు మార్కెట్ కమిటీ సింగిల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకారంలో మంత్రి మండిపల్లి పిలుపు



పుంగనూరు, (చైతన్యరథం): ఆరుగాలం శ్రమించి పదిమందికీ పట్టెడన్నం పెట్టే రైతులకు బాధ్యతగా సేవలందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మార్కెట్ కమిటీ, సింగిల్ విండో పాలకవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్ మెంబర్ల ప్రమాణ స్వీకారానికి వచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పుంగనూరు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముడియప్ప సర్కిల్ నుండి మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మంత్రి కూటమి నాయకులతో కలిసి ట్రాక్టర్ నడుపుతూ పుంగనూరు పురవీధులలో ప్రజలకు అభివాదం తెలిపారు. తర్వాత జరిగిన పుంగనూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నల్లబాల శమీపతి, సింగిల్ విండో చైర్మన్‌గా పగడాల రమణ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబు, జనసేన జిల్లా అధ్యక్షుడులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.



పుంగనూరు రూరల్ మండలం లో జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి తదితరులు

# కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రాధాన్యత

కార్యకర్త సుధీర్ కుటుంబానికి పార్టీ రూ. 5 లక్షల చెక్కు అందజేత వీపీఆర్ ఫౌండేషన్‌తో అండగా ఉంటాం : ఎమ్మెల్యే ప్రశాంతి



కోవూరు, (చైతన్యరథం): కార్యకర్తలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలే పార్టీకి ప్రాణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పడుగుపాడులో సొసైటీల ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని, అనంతరం బాధిత కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల చెక్కును అందించారు. జమ్మిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, మల్లపాటి సుధీర్ రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కష్టపడి పనిచేశారు. అయితే 3 నెలల కిందట రోడ్డు ప్రమాదంలో సుధీర్ మృత్యువాత పడ్డారు. దాంతో ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. దీనిపై వెంటనే స్పందించిన మండల పార్టీ నాయకులు విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. సుధీర్ సభ్యత్వ కార్డులు, మృతి వివరాలు తెలియజేశారు. వెంటనే అధిష్టానం కార్యకర్త సుధీర్ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును మంజూరు చేసింది. ఆ చెక్కును శనివారం ఎమ్మెల్యే ప్రశాంతి బాధిత కుటుంబానికి అందజేశారు. సుధీర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సహాయ సహకారాలతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధీర్ కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆమె వెల్లడించారు.

# నిరంతరం అందుబాటులో ఉంటా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి వెల్లడి



డోన్, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటానని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి చేస్తా

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడి

వింజమూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు యర్రబల్లి పాలెం చెరువు నుండి నేషనల్ హైవే కి టిప్పర్లతో గ్రావెల్‌ను తరలిస్తున్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇరిగేషన్ ఈఈతో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. 12 వేల క్యూబిక్ మీటర్ల మట్టికి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారని, ఇప్పటివరకు ఎనిమిది వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని, మిగతాది తరలిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని సుమారు 145 చెరువుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చెరువులన్నిటికీ అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. వారి పర్యవేక్షణలో చెరువుల అభివృద్ధి జరుగుతుందన్నారు. చెరువుల లోపల నియంత్రణ లేకుండా, గోతులు తీస్తున్నారని, ఇకపై అలా జరగకుండా క్రమ పద్ధతిగా, చెరువు అభివృద్ధి చెందేలాగా మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి గండి లేకుండా, పర్మిషన్ తో అధికారుల పర్యవేక్షణలో మట్టిని తరలించే విధంగా, చర్యలు చేపడతామన్నారు. వింజమూరు నుండి నంది గుంటకు వెళ్లే రహదారి పక్కన ఎడమ చేతి వైపు ఉన్న ప్రభుత్వ భూమిలో నుడా లేఅవుట్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి, తద్వారా వింజమూరు అభివృద్ధికి కృషి చేయాలని ప్రణాళిక రూపొందించామన్నారు. అదేవిధంగా జలదంకి మండలంలో భూ వివాదం ఉందని అక్కడికి వెళ్లి పరిశీలించి, ఏమి జరుగుతుందో తెలుసుకోవాలన్నారు. పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# ఎంజేరు సిద్ధేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజు, సినీనటుడు మంచు మనోజ్

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హేమావతి ఎంజేరు సిద్ధేశ్వర స్వామి దేవస్థానములో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సినీ హీరో మంచు మనోజ్ కుటుంబ సమేతంగా వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని బోధనలు ఆచరణీయం



## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సోమందేపల్లి/పెనుకొండ, (చైతన్యరథం): భగవద్గీత కేవలం మతపరమైన గ్రంథం కాదని, సమాజాన్ని సన్మార్గంలో నడిపే దిక్సూచి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి ఎంతో అవసరమని, ఆచరణీయమని వెల్లడించారు. సోమందేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే. పార్ధసారధితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, మహా విష్ణువు ఎనిమిదో అవతారంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి జరుపుకుంటామన్నారు. అధర్మంపై ధర్మానిదే తుది విజయమని శ్రీకృష్ణుని జననం బోధిస్తుందన్నారు. భగవద్గీత కేవలం మతపరమైన గ్రంథం కాదని, మానవాళికి జ్ఞానాన్ని, కర్తవ్య బోధ, జీవిత సత్యాలను తెలియజేస్తోందని వెల్లడించారు. నేటి సమాజంలో భగవద్గీత పఠనం ఎంతో అవసరమని, శ్రీకృష్ణుని బోధనలు ఆచరణీయమని మంత్రి సవిత తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడి బోధనల సారాంశాన్ని పలు కార్పొరేట్ సంస్థలు తమ కార్యకలాపాల్లో సైతం అనుసరిస్తుంటాయన్నారు.

### శ్రీకృష్ణుని బోధనలతో చంద్రన్న పాలన

విధి నిర్వహణలో చిత్తశుద్ధి ఎంత అవసరమో భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించాడని మంత్రి సవిత తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలను సీఎం చంద్రబాబు తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాగద్వేషాలకతీతంగా, కక్ష సాధింపులకు తావులేకుండా పాలన సాగిస్తున్నారని సీఎం చంద్రబాబును మంత్రి సవిత కొనియాడారు.

### కుట్రలు ఛేదిస్తూ...ఐక్యంగా ఉందాం...

వెనుబడిన తరగతుల మధ్య మనస్పర్థలు సృష్టించి ఆ కులాల మధ్య సఖ్యతను దెబ్బతీయాలని కొందరు కుట్రలు పన్నుతున్నారని, వాటిని బీసీలు ఐక్యం ఎదుర్కోవాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. బీసీలంతా ఒకేతాటిపై ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రీకృష్ణుని భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

## పాల్గొన్న ఎంపీ బీకే, మంతులు సత్యకుమార్, సవిత

పెనుకొండ, (చైతన్యరథం): సోమందేపల్లి పట్టణం నక్కల గుట్ట వద్ద 2014, 2019 మధ్య ఆనాడు శాసనసభ్యునిగా ఉన్న కాలంలో బీకే పార్థసారథి యాదవ కళ్యాణ మండపం కోసం 40 సెంట్లు భూమిని కేటాయించి తాజాగా ఆ స్థలంలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడిగా కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం యాదవ సోదరులను ఉద్దేశించి బీకే మాట్లాడుతూ ఆనాడు కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం 40 సెంట్ల స్థలాన్ని తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు కేటాయింపు జరిగింది తాజాగా తాను పార్లమెంట్ సభ్యునిగా యాదవ సోదరుల అభ్యున్నతి కోసం తన పార్లమెంట్ నిధులనుండి 20 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాన్నారు. అనంతరం యాదవ సంఘం నాయకులు పార్లమెంట్ సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బ్యాంకు రుణాలు సీఎం చంద్రబాబు కృషి ఫలమే

## స్త్రీ నిధి రుణాల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): సామాన్య మహిళలను నమ్మి బ్యాంకులు కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నాయంటే, అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఫలితమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆమె స్త్రీ నిధి రుణాలు అందజేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కనగానపల్లి మండలంలోని 513మంది స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.4.46కోట్ల రుణాలకు సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే సునీత మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళను, తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా కుటుంబాల్ని పోషించే స్థాయికి తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ఆ రోజు ఆయన డ్వాక్రా సంఘాలను తీసుకుని రాకపోతే మహిళల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. ఈ రోజు మహిళలు స్వయంగా వ్యాపారంతో పాటు ఇతర వాటిలో రాణిస్తున్నారన్నారు. ఎవరికైనా బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే అంత తొందరగా నమ్మరని.. కానీ డ్వాక్రా సంఘాలకు ఏమాత్రం ఆలోచించకుండా కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రస్తుతం రుణం తీసుకున్న ప్రతి మహిళ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. గ్రూపులు ఎక్కడా డీఫాల్ట్ లో పడకుండా చూసుకోవాలన్నారు. ఇప్పుడు రూ.4.46కోట్ల రుణాలు తీసుకున్నారని, ఇది 20కోట్లకు చేరేలా మహిళలు రాణించాలన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో చేస్తోందని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటివి అందిస్తున్నామన్నారు. తాజాగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కూడా కల్పించారన్నారు. దీనిపై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం కూడా అమలవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన సర్వే కూడా జరుగుతోందన్నారు. అలాగే 50ఏళ్లకే పింఛన్ ఇచ్చే పథకం కూడా అమలు చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులు నాయకులతో సమావేశమయ్యారు.

# అర్హులకు పెన్షన్లు ఆపే ప్రసక్తి లేదు

## పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): అర్హత కలిగిన ఏ లబ్ధిదారునికి పెన్షన్ ఆగిపోదని ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూటమిప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల రీ వెరిఫికేషన్ లో కొంతమంది లబ్ధిదారుల పింఛన్ రద్దు అయినట్లు ఆందోళన చెందుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరం మెడికల్ క్యాంపు రీ వెరిఫికేషన్‌లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 1210 పెన్షన్లు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. అయితే ఇందులో అర్హులైనా లబ్ధిదారులకు ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాలన్నారు. అందరికీ ప్రతినెల పెన్షన్ తప్పకుండా అందజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అర్హుల పెన్షన్లు రద్దు అయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదు రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎక్కువ మంది ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లతో చాలా మంది ఎక్కువ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు రావడంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ అధికారులతో పెన్షన్ల పై ఈ రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే ఈ వెరిఫికేషన్ లో అధికారుల కొన్ని లోపాల వల్ల అర్హులకు కొంత అన్యాయం జరిగివుండవచ్చునని విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. రద్దు అయిన పెన్షన్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో దివ్యాంగులు ఇతరుల పెన్షన్ సాంకేతిక కారణాల వల్ల అధికారులు తొలగించి ఉంటే తప్పకుండా ఆ పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. అర్హులైన వారి పెన్షన్ ను అధికారులు రీ వెరిఫికేషన్ లో తొలగించి ఉంటే అలాంటి గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులు వెంటనే స్థానిక ఎంపీడీవో వద్దకు వెళ్లి తిరిగి అప్లై చేసుకోవచ్చుననీ అని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో అర్హులై ఉండి పెన్షన్లు తొలగించి ఉంటే అలాంటి వారిని వెంటనే గుర్తించి సంబంధిత ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వారికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి తెలిపారు. అధికారుల రీ వెరిఫికేషన్ లో పెన్షన్ల తొలగింపు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించి అర్హులకు అన్యాయం జరగకుండా వచ్చే నెలలో పెన్షన్ మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్లు మంజూరు చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బాధిత పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



## ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని, అందులో ఎక్కువగా సచివాలయ సిబ్బంది పాత్రే ఉందని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఆయన 2వ రోజు కూడా సచివాలయాలకు వెళ్లారు. పట్టణంలోని 21, 27,32,34 సచివాలయాలకు టీడీపీ నాయకులు అరీలను వెంట తీసుకెళ్లారు. ఇందులో 27వ సచివాలయానికి శ్రీరామ్ స్వయంగా వెళ్లి.. ప్రజలు ఇచ్చిన అర్జీల గురించి చర్చించారు. ఇందులో సంక్షేమ పథకాలకు సంబంధించి, చిన్న చిన్న కారణాలతో అర్హులకు పథకాలు అందకపోవడం గురించి మాట్లాడారు. వీటిని వెంటనే సంబంధిత పత్రాలు అప్ లోడ్ చేసి పథకాలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఇళ్లు, ఇంటి పట్టాలు, చేనేతల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి దరఖాస్తులు ఎలాంటి తప్పిదాలు లేకుండా అప్ లోడ్ చేయాలన్నారు. అర్హులకు ఎక్కడా అన్యాయం జరగకూడదన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యే అర్జీల బాధ్యత మీదేనన్నారు. హౌస్ మ్యాపింగ్‌కు సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు ప్రతి అర్జీ విషయంలో జవాబుదారీగా ఉండాలన్నారు. ఏ అర్జీని ఎవరి వద్దకు తీసుకెళ్తే.. పరిష్కారం అవుతుందనేది స్పష్టంగా చూడాలని శ్రీరామ్ సూచించారు.

# క్రిమినల్ నేతలకు నోఛాన్స్

## కొత్త బిల్లుపై విపక్షాల నిరసనలకు పీఎం కౌంటర్



తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్, నేతలు ఉంటే జైల్లో, లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు, జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బిహార్లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం? " అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# మీరూ సహకరించాలి.. చొరవతో ముందుకు రావాలి

## ఓటర్ల జాబితా సవరణలపై రాజకీయ పక్షాలకు సుప్రీంకోర్టు పిలుపు



బీహార్లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బెంచ్ విచారణ చేపట్టింది. రద్దు చేసిన ఓటరు పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. "డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా, ఏదైనా ఆమోదయోగ్యమైన పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం" అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి, పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ, పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి.

# నటుడిగా మారిన రా ఏజెంట్

## వెబ్ సిరీస్‌లో నటిస్తున్న మోదీ మాజీ బాడీగార్డు



ప్రధాని నరేంద్రమోదీ మాజీ బాడీగార్డ్, రా ఏజెంట్గా పనిచేసిన లక్కీబిష్ట్ నటుడిగా అరంగేట్రం చేశారు. "సేన గార్డియన్స్ ఆఫ్ ది నేషన్" వెబ్సిరీస్‌లో అతిథి పాత్రలో మెరిశారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు తాను అందులో నటించినట్లు లక్కీ వెల్లడించారు. "నిజమైన సైనికుడిని తెరపై చూపించాలని మేకర్స్ భావించారు, నా మిలిటరీ నేపథ్యం, అనుభవం దృష్ట్యా ఆ అవకాశం ఇచ్చారు. ఈ నటన నాకు పూర్తిగా కొత్త. కానీ కొత్త అనుభవాన్ని ఇచ్చింది. నిజ జీవితంలో మన విధుల్ని మనం నిర్వర్తిస్తాం. క్షేత్రస్థాయిలో సైనికుడిగా ఉన్నప్పుడు మన భుజాలపై ఎంతో బాధ్యత ఉంటుంది. నిజమైన యుద్ధాల్లో మన త్యాగాలు, భయాలు అన్నీ ఉంటాయి. సైనికుడిగా నటించడం అంటే, అలాంటి ఉద్వేగాలనే కెమెరా ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించాలి" అని లక్కీ బిష్ట్ మీడియాతో తన కొత్త జర్నీ గురించి వెల్లడించారు. "సేన – గార్డియన్స్ ఆఫ్ ది నేషన్ ఎంఎక్స్ ప్లేయర్ స్ట్రీమింగ్ అవుతోంది. విక్రమ్ సింగ్ చౌహాన్ ప్రధాన పాత్రలో నటించగా.. యశ్పాల్ శర్మ, షిర్లే సేథియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులో కార్తీక్ అనే యువకుడు అమెరికాలో చేస్తోన్న ఉద్యోగాన్ని వదిలి భారతసైన్యంలో చేరి, దేశానికి సేవ చేస్తుంటాడు. ఈ క్రమంలో ఆయన మిలిటెంట్లను ఎదుర్కొన్న తీరును దర్శకుడు అభినవ్ ఆనంద్ ఈ సిరీస్లో చూపించారు. ఉత్తరాఖండ్‌కె చెందిన లక్కీ బిష్ట్, భారత మాజీ స్పై, స్నైపర్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండో. ఆయన ప్రముఖ నేతలు ఎల్కే అద్వాణీ, రాజ్నాథ్ సింగ్, తరుణ్ గొగోయ్ వంటి వారికి బాడీగార్డ్‌గా పనిచేశారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేశారు. 2010లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా మన దేశంలో పర్యటించినప్పుడు భద్రత పర్యవేక్షించిన అధికారుల్లో ఒకరు. భారత సైన్యం, రా, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్, అస్సాం రైఫిల్స్ వంటి ఏజెన్సీల్లో పనిచేసిన ఆయన దేశం తరపున పలు ఆపరేషన్లలో పాల్గొన్నారు.

# ఈ గీతం దేనికి సంకేతం

## కాంగ్రెస్ నేత డీకే నోట అసెంబ్లీలో ఆరెస్సెస్ పాట



కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి... ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్లో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలేను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు చరుస్తూ, నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట చర్చ మొదలయింది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెర పైకి వస్తున్నాయి. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే, తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు.

# తెరుచుకున్న వాణిజ్య కేంద్రాల మార్గాలు

## భారత్, చైనా విదేశాంగ మంత్రుల భేటీ ఫలితం

భారత్–చైనాల మధ్య దాదాపు ఐదేళ్ల తర్వాత మూడు సరిహద్దు వాణిజ్య కేంద్రాల మార్గాలు తెరుచుకొన్నాయి. ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు, టిబెట్ ప్రాంతంలో ఆర్థిక వ్యవస్థలకు ఇవి అత్యంత కీలకమైనవి. ఇరుదేశాలు ఈ మార్గాలు తెరుచుకొన్న విషయాన్ని అధికారికంగా ప్రకటించాయి. ఇటీవల ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, వాంగీ న్యూదిల్లీలో భేటీ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. తాజాగా తెరుచుకొన్న మార్గాల్లో హిమాచల్ ప్రదేశ్లోని ది షిప్కిల్ పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేక్ పాస్, సిక్కింలోని నాథులా పాస్ ఉన్నాయి. 2020లో కోవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వీటిని మూసివేశారు. ఆ తర్వాత ట్రేడర్లు డిమాండ్ చేస్తున్నప్పటికీ సరిహద్దు ఘర్షణలు, దీర్ఘకాలికంగా ఉన్న సైనిక ఉద్రిక్తతలతో అవి మళ్లీ తెరుచుకోలేదు. ఈ ట్రేడ్ పోస్టులను ఇరువైపులా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు వాడుకొనేవారు. ఈ మార్గాలు చైనా వైపు షిగాట్సె, లాసా, న్యింగ్చిలను చేరతాయి. వాస్తవానికి ఈ మార్గాల్లో వాణిజ్యం మే, నవంబర్ మధ్యలోనే జరుగుతుంది. ద్వైపాక్షిక వాణిజ్యానికి భిన్నంగా ఈ మార్గాల్లో జరిగే వ్యాపారంలో భారత్ ఎక్కువ ఎగుమతులతో లబ్ధి పొందింది. ఈ మూడింట నాథులా పాస్ అత్యంత రద్దీగా ఉండే మార్గం. రాకపోకలు, వాణిజ్యం అత్యధికంగా దీనినుంచే జరుగుతుంది. సిక్కిం, టిబెట్ మధ్య బలమైన వాణిజ్యానికి ఇదే కారణం. 2016లో ఈ మార్గం నుంచి అత్యధికంగా రూ.82.6 కోట్ల విలువైన వాణిజ్యం జరిగింది. ఆ తర్వాత మళ్లీ తగ్గుతూ వచ్చింది. షిప్కిల్ పాస్ నుంచి వాణిజ్యం పరిమితంగానే జరుగుతోంది. ఇది భారత్‌లోని నేషనల్ హైవే–5కు అనుసంధానమై ఉంది. దీనికి రెండువైపులా కస్టమ్స్ ఔటోపోస్టులు ఉన్నాయి. ఇప్పటి వరకు ఆ ప్రాంతాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో వాణిజ్యం జరగలేదు. లిపులేక్ పాస్ ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌ఘడ్‌కు అనుసంధానమై ఉంటుంది. ఈ మార్గంలో రహదారి సౌకర్యం కూడా అంత అనువుగా ఉండదు.

# ఢిల్లీ ముఖ్యమంత్రికి జడ్ కేటగిరీ భద్రత

## ప్రకటన జారీ చేసిన హోంశాఖ

దేశ రాజధాని దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి నేపథ్యంలో ఆమెకు 'జడ్' కేటగిరీ భద్రతను కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. గుప్తా అధికారిక నివాసంతోపాటు సివిల్ లైన్స్‌లోని రాజ్ నివాస్ మార్గ్ ఉన్న క్యాంపు కార్యాలయంలో సీఆర్పీఎఫ్‌కు చెందిన వీఐపీ భద్రతా దళం ఆమెకు రక్షణ కల్పించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా, గాంధీ కుటుంబానికి ఈ బలగాలే పహారా కాస్తున్నాయి. 22, 25 మంది సీఆర్పీఎఫ్ కమాండోలు రాత్రింబవళ్లు సీఎంకు రక్షణ కల్పిస్తారు. మరోవైపు ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడికి పాల్పడిన నిందితుడికి ద్వారకా మేజిస్ట్రేట్ కోర్టు ఐదు రోజుల పోలీసు కస్టడీ విధించింది. సీఎంపై దాడి నేపథ్యంలో ఢిల్లీకి కొత్త కమిషనర్‌ను నియమించారు. ప్రస్తుత దిల్లీ పోలీసు కమిషనరు ఎన్‌బీకే సింగ్ స్థానంలో 1992 బ్యాచ్ అధికారి సతీశ్ గోల్చాను నియమిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది.

### ఆర్మీ జవాన్‌పై దాడి చేసినందుకు

# ఏజెన్సీ తోలుతీసిన ఎన్‌హెచ్ఏఐ

## దారికొచ్చిన టోల్‌గేట్ సిబ్బంది

ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ఆర్మీ జవాన్‌పై టోల్‌గేట్ సిబ్బంది దాడి చేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశమయింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన జాతీయ రహదారుల సాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఆ టోల్ ఏజెన్సీకి భారీ జరిమానా విధించింది. ఈ నేపథ్యంలో మీరట్‌తోపాటు ఆ రాష్ట్రంలోని అన్ని టోల్‌గేట్ల వద్దనున్న సిబ్బంది ప్రవర్తన ఒక్కసారిగా మారిపోయింది. సైనికులతో పాటు ఇతర వాహనదారులతోను మర్యాదగా వ్యవహరిస్తున్నారు. సైనిక వాహనాలు కనిపిస్తే సెల్యూట్ చేయడమేగాక వారికి తాగు నీటిని అందిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సైన్యంలో పనిచేస్తోన్న యూపీకి చెందిన కపిల్ కవాడ్, సెలవులకు సొంత రాష్ట్రానికి వచ్చి తిరిగి ఇటీవల శ్రీనగర్ వెళ్లడానికి సిద్ధమయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ విమానాశ్రయానికి బయలు దేరారు. ఆ క్రమంలో మీరట్‌లోని భూని టోల్‌గేట్ వద్ద వాహనాలను ముందుకు పంపడంలో అక్కడి సిబ్బంది. ఆలస్యం చేస్తుండడాన్ని ప్రశ్నించారు. ఈ విషయంలో వాగ్వాదం చోటు చేసుకోవడంతో టోల్ సిబ్బంది. కపిల్‌ను స్తంభానికి కట్టేసి, కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన జవాన్ ఆస్పత్రిలో చేరాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ఎన్‌హెచ్ఏఐ టోల్ వసూలు ఏజెన్సీకి రూ.20 లక్షల జరిమానా విధించడంతోపాటు కాంట్రాక్టు రద్దుకు సన్నద్ధమైనట్లు సమాచారం.

# ఎస్‌సీవోకు మోదీ, పుతిన్

20మంది ప్రపంచ నేతలు వస్తున్నట్టు చైనా ప్రకటన

- ఎస్‌సీవోకు ఐదోసారి ఆతిథ్యమిస్తున్న చైనా



ఆగస్టు చివరిలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనా వెళ్లనుండటం తెలిసిందే. ఎస్‌సీఓ సదస్సుకు వస్తోన్న 20మంది ప్రపంచ నేతల్లో మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉన్నట్టు శుక్రవారం చైనా వెల్లడించింది. చైనా ఆతిథ్యమిస్తోన్న ఐదో సదస్సు ఇది. ఎస్‌సీఓ చరిత్రలో ఇదే భారీ సమావేశంగా నిలుస్తుందని ఆ దేశ విదేశాంగ శాఖ సహాయ మంత్రి ల్యూ బిన్ మీడియాకు వెల్లడించారు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్‌-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతోన్న వేళ.. మోదీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సుంకాలను డ్రాగన్ ఖండించింది. వాణిజ్య, సుంకాల యుద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యానించింది. "ఈ వ్యవహారంలో భారత్ వెన్నంటి నిలుస్తాం. ఇటువంటి సందర్భాల్లో మౌనంగా ఉండటం, రాజీ పడటం.. బెదిరింపులకు పాల్పడేవారికి మరింత ధైర్యాన్నిస్తుంది" అని భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# తీవ్ర దుర్భిక్షంలో గాజా


## ఆకలి మంటల్లో 5లక్షల ప్రజలు: ఐరాస



నిత్యం దాడులతో దద్దరిల్లుతోన్న గాజా తీవ్ర క్షామంలో కూరుకుపోయిందని ఐరాస శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఐదు లక్షలమంది ప్రజలు ఆకలిమంటల్లో కాలిపోతున్నారని, పశ్చిమాసియాలో ఈస్థాయి దుర్భిక్ష పరిస్థితులు కనిపించడం ఇదే తొలిసారని పేర్కొంది. "ఈ క్షామాన్ని పూర్తిగా నివారించవచ్చు. ఇజ్రాయెల్ దశలవారీగా అడ్డంకులు సృష్టిస్తుండటంతో ఆహారం ఇక్కడ ప్రజలకు చేరడం సాధ్యంకావడం లేదు" అని యూఎన్ ఎయిడ్ చీఫ్ టామ్ ఫ్లెచర్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. అయితే ఈ వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ఖండించింది. ఇది స్వార్థ ప్రయోజనాలతో కూడిన నివేదిక అని మండిపడింది. కాగా.. గాజాలో మానవతా పరిస్థితులు రోజురోజుకూ దిగజారిపోతున్నాయని ఐరాస కొంతకాలంగా హెచ్చరిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జులై ఒకటి నుంచి ఆగస్టు 15 వరకు సేకరించిన సమాచారం ఆధారంగా క్షామం గురించి తాజాగా ప్రకటన చేసినట్టు పేర్కొంది. సెప్టెంబర్ నాటికి ఆకలితో అలమటించేవారి సంఖ్య 6,41,000కు చేరొచ్చని తెలిపింది. మరోవైపు.. హమాస్ ఆయుధాలు విడిచి పెట్టకపోతే గాజా నగరాన్ని నాశనం చేస్తామని ఇజ్రాయెల్ మరోసారి హెచ్చరించింది. హమాస్ తమ దారికి రాకపోతే గాజా విధ్వంసం తప్పదని, వారికి నరకదారులు తెరుచుకుంటాయని ఇజ్రాయెల్ రక్షణమంత్రి కట్జ్ వ్యాఖ్యానించారు. వెంటనే తమ బందీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రణాళికకు ఆమోదం తెలిపిన ప్రధాని నెతన్యాహు.. ఇందుకోసం మరో ఆపరేషన్ చేపడతామన్నారు. హమాస్‌ను అంతం చేయడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# డ్రేక్ పాసేజ్‌లో భారీ భూకంపం

## సునామీ హెచ్చరికలు జారీ



దక్షిణ అమెరికాను శుక్రవారం భూకంపం వణికించింది. డ్రేక్ పాసేజ్‌లో ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.5గా నమోదైంది. భూ ఉపరితలానికి 11 కి.మీ. లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించామని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ఈ ప్రకంపనల కారణంగా సునామీ ముప్పు పొంచి ఉండటంతో చిలీ దేశం అప్రమత్తమైంది. సునామీ హెచ్చరికలు జారీ చేసిందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. దక్షిణ అమెరికా, అంటార్కిటికా మధ్య ఈ డ్రేక్ పాసేజ్ (జలవనరు) ఉంటుంది.

ఇటీవల రష్యాతీరంలో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై 8.8గా తీవ్రత నమోదైంది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్‌తోపాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు పేర్కొన్నారు.

# థాయ్‌లాండ్ బంపర్ ఆఫర్

## విదేశీ పర్యాటకులకు దేశీయ విమానయానం ఫ్రీ



భారతీయులతో సహా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు థాయ్‌లాండ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలోని పర్యాటక ప్రదేశాలు ఆదరణ పొందేందుకు కొత్త ట్రావెల్ స్కీమ్ ప్రవేశపెట్టనుంది. దీనికింద దేశీయ విమాన ప్రయాణాన్ని ఫ్రీగా కల్పించనుంది. థాయ్‌లాండ్‌లోని ఫుకెట్, బ్యాంకాక్‌వంటి ప్రదేశాలకు మాత్రమే విదేశీ పర్యాటకులు ఎక్కువగా వెళ్తున్నారని గ్రహించిన ప్రభుత్వం.. వారు మిగిలిన ప్రదేశాలు కూడా చూసేలా తమ దేశంలో విమాన ప్రయాణం ఉచితం చేయాలని చూస్తోంది. "బై ఇంటర్నేషనల్, ఫ్రీ థాయ్ లాండ్ డొమెస్టిక్ ఫ్లైట్స్" పేరిట ఆ ఆఫర్ను అందుబాటులోకి తీసుకు రానుంది. ఈ ప్లాన్ కింద దేశీయ విమానాల్లో ప్రయాణించేవారికి వన్వే టికెట్ ధర 1,750 బాత్, రౌండ్ ట్రిప్స్ అయితే 3,500 బాతు ప్రభుత్వమే ఇవ్వాలని యోచిస్తోంది. ఈ ఏడాది ఆగస్టునుంచి డిసెంబర్ మధ్యలో ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉండొచ్చని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. థాయ్ లాండ్‌కు స్టాండర్డ్ ఇంటర్నేషనల్ టికెట్స్ తీసుకున్న ప్రయాణికులు ఎయిర్లైన్ వెబ్సైట్స్, మల్టీ సిటీ ఆప్షన్స్, ఫైత్రూ సర్వీసెస్, ఆన్లైన్ ట్రావెల్ ఏజెంట్స్ వద్ద ఈ ఆఫర్ను పొందొచ్చు. ప్రతి ప్రయాణికుడు రెండు దేశీయ విమాన టికెట్లు పొందడానికి వీలుంటుంది. 20 కేజీల బ్యాగేజీని అనుమతిస్తారు. ఈ ప్రాజెక్ట్ కింద రెండు లక్షల మంది అంతర్జాతీయ పర్యాటకులను రప్పించాలన్నదే థాయ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల అన్ని రకాలుగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు దాదాపు 21.80 బిలియన్ బాత్ మేర ప్రయోజనం కలగనుందని అంచనా. అందుకోసం ఆ దేశ టూరిజం అథారిటీ.. ఆరు దేశీయ విమానయాన సంస్థలతో పనిచేయనుంది.

# అది.. పుతిన్ సిద్ధం చేసిన ట్రాప్

**ఉక్రెయిన్ భూభాగాల ఆక్రమణే రష్యా లక్ష్యం**

**శాంతి ఒప్పందం అంటూనే దాడులు చేస్తున్నారు**

**ఈయూ దౌత్యవేత్త కాజా కల్లాస్ కీలక వ్యాఖ్యలు**



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసే దిశగా తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో -ఈయూ దౌత్యవేత్త కాజా కల్లాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌కు చెందిన భూభాగాలను ఆక్రమించుకోవడం కోసం శాంతి ఒప్పందం పేరుతో పుతిన్ ఓ ట్రాప్ సిద్ధం చేస్తున్నారని కాయా అన్నారు. ఎప్పటికైనా ఉక్రెయిన్ భూభాగాలను ఆక్రమించుకోవడమే రష్యా లక్ష్యమని పేర్కొన్నారు. యుద్ధాన్ని ఆపడానికి పుతిన్ ఉక్రెయిన్ నుంచి పలు రాయితీలను డిమాండ్ చేస్తున్నారని.. వాటిని నెరవేర్చడం అంటే కీవ్ తన భూభాగాలను వదులుకున్నట్లేనని ఈయూ దౌత్యవేత్త పేర్కొన్నారు. యుద్ధం ముగిస్తున్నందుకు రష్యా ఉక్రెయిన్‌కు ఒక్క రాయితీ కూడా ఇవ్వట్లేదని.. వారు ఇక్కడికి వచ్చిన దురాక్రమణదారులు అనే విషయాన్ని పుతిన్ మర్చిపోతున్నారని పేర్కొన్నారు. దేశంపై దాడి చేసి.. ఎన్నో ప్రాణాలను సైతం బలితీసుకున్నారని విమర్శించారు.

యుద్ధం ముగింపు అనంతరం ఉక్రెయిన్‌కు పాశ్చాత్య భద్రతా హామీలు ఇవ్వడం, మరోసారి రష్యా దాడి చేయకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై చర్చలు జరుగుతున్నట్టు తెలిపారు. అయితే రష్యా పైకిమాత్రం యుద్ధ ముగింపుపై అనుకూలంగా కనిపిస్తున్నప్పటికీ.. కీవ్‌పై దాడులు కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్నిబట్టి చూస్తుంటే మాస్కో శాంతిని కోరుకోవట్లేదనే విషయం స్పష్టమవుతుందన్నారు. ఉక్రెయిన్‌పై దాడులు ఆపాలని ట్రంప్ ఎన్నిసార్లు చెప్తున్నప్పటికీ.. పుతిన్ మాత్రం హింసను కొనసాగిస్తున్నారని ఆగ్రహించారు. గురువారం కీవ్‌లోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా రష్యా 574 డ్రోన్లు, 40 క్షిపణులు ప్రయోగించడాన్ని తప్పుబట్టారు.

# శ్రీలంక మాజీ అధ్యక్షుడి అరెస్ట్

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై రణిల్‌పై కేసు



ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించి అభియోగాలు ఎదుర్కొంటున్న శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను శుక్రవారం అరెస్టు చేశారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసు అధికారులు ధ్రువీకరించినట్లు ఓ అంతర్జాతీయ వార్త సంస్థ పేర్కొంది. ప్రస్తుతం విక్రమసింఘే కొలంబో సీఐడీ ఆధీనంలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయనకు సమన్లు అందజేసి విచారణ కూడా చేపట్టారు. 2023 సెప్టెంబర్‌లో విక్రమ సింఘే లండన్‌లో పర్యటించారు. తన భార్యతో కలిసి ఓ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆ విస్తృత విదేశీ పర్యటన అధికారంగా చేపట్టింది కాదని తర్వాత ప్రకటించారు. కానీ, దానికి ప్రభుత్వ నిధులను వినియోగించారు. హవానాలో జీ-77 సదస్సులో హాజరై తిరిగి వస్తూ లండన్‌కు వెళ్లినప్పుడు తన భార్య ఖర్చులను ఆమే పెట్టుకుందని.. ప్రభుత్వ నిధులను వినియోగించలేదని విక్రమసింఘే వాదిస్తున్నారు. కానీ, సీఐడీ మాత్రం ఆ పర్యటనలో ప్రభుత్వ సొమ్మునే వాడారని.. దీంతోపాటు ఆయన అంగరక్షకులకూ చెల్లింపులు చేశారని చెబుతోంది. ఇక ఆయన్ను ఫైనాన్షియల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ విచారించి.. కొలంబో ఫోర్ట్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చింది. రణిల్ విక్రమసింఘే 2022లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు పదవిలో ఉన్న గొటబయ రాజపక్సే వైదలగడంతో ఈ బాధ్యతలను స్వీకరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించారన్న పేరును ఆయన సంపాదించుకున్నారు. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.

## మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీ...

# బెంగళూరుకు మొండిచేయి

- తాజా షెడ్యూల్ విడుదల చేసిన ఐసీసీ
- ఆరంభ మ్యాచ్ గువాహటిలో
- బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లు నవీ ముంబైకి మార్పు

అనుకున్నట్లే జరిగింది. మహిళల వన్డే ప్రపంచకప్-2025 టోర్నమెంట్ పోటీల నిర్వహణ నుంచి బెంగళూరు చిన్నస్వామి స్టేడియంను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తప్పించింది. దీనికి సంబంధించి టోర్నమెంట్ సవరించిన షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. టోర్నమెంట్ ప్రారంభంలో భాగంగా ఆతిథ్య దేశాలు భారత్- శ్రీలంక మధ్య జరిగే తొలి మ్యాచ్ వేదికను మార్చింది. తొలుత బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఈ వన్డేను నిర్వహించాలని భావించిన ఐసీసీ.. తాజాగా దీనిని గువాహటిలోని బర్సపరా స్టేడియానికి మార్చింది. అదే విధంగా.. ఈ మెగా టోర్నీలో బెంగళూరులో జరగాల్సిన మిగతా మ్యాచ్‌లన్నింటి వేదికను నవీ ముంబైకి తరలించింది.

### తొక్కిసలాటలో ప్రాణాలు పోయాయి

ఇటీవల ఐపీఎల్-2025లో విజేతగా నిలిచిన తర్వాత బెంగళూరులో జరిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవం తొక్కిసలాటకు దారి తీసి.. పలువురు ప్రాణాలు పోగొట్టుకున్న విషాదకరకర ఘటన విదితమే. ఈ నేపథ్యంలో ఆర్సీబీ యాజమాన్యంతో పాటు కర్ణాటక ప్రభుత్వం మీద కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన దర్యాప్తులో తప్పంతా ఆర్సీబీదేనని తేలింది.

### నవీ ముంబైలో..

ఇదిలా ఉంటే.. తొక్కిసలాట ఘటన తర్వాత.. చిన్నస్వామి స్టేడియంలో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. ఈ నేపథ్యంలో బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లను నవీ




ముంబైలో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది.

ఐసీసీ తాజా ప్రకటన ప్రకారం.. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం ఐదు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. లీగ్ దశలో మూడు, సెమీ ఫైనల్, ఫైనల్ కూడా ఇక్కడే జరిగే అవకాశం ఉంది. ఇక పాకిస్తాన్ క్రికెట్ బోర్డుతో ఒప్పందం ప్రకారం.. ఆ దేశ మహిళా జట్టు తటస్థ వేదికైన శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్‌లు ఆడనున్న విషయం తెలిసిందే.

### పాక్ జట్టు ఫైనల్ చేరితే?

ఒకవేళ పాక్ జట్టు ఫైనల్ చేరితే మాత్రం నవీ ముంబై గాకుండా.. కొలంబోలో టైటిల్ పోరు జరుగుతుంది. ఇక బెంగళూరులో జరగాల్సిన భారత్ వర్సెస్ శ్రీలంక, ఇంగ్లండ్ వర్సెస్ సౌతాఫ్రికా, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్‌లు మాత్రం నవీ ముంబైలో జరగడం ఖరారైంది.

కాగా బెంగళూరు నుంచి వేదికను తరలించాల్సి వస్తే తిరువనంతపురంలో మ్యాచ్‌లు జరుగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, నవీ ముంబై తాజాగా ఈ మ్యాచ్‌ల ఆతిథ్య హక్కులు దక్కించుకుంది. కాగా సెప్టెంబరు 30న భారత్- శ్రీలంక మ్యాచ్‌తో గువాహటి వేదికగా వన్డే ప్రపంచకప్- 2025 టోర్నీ ప్రారంభం కానుంది.

### మహిళల వన్డే వరల్డ్ కప్-2025లో టీమిండియా తాజా షెడ్యూల్

**సెప్టెంబరు 30- భారత్ వర్సెస్ శ్రీలంక- గువాహటి**
**అక్టోబరు 5- భారత్ వర్సెస్ పాకిస్థాన్- కొలంబో**
**అక్టోబరు 9- భారత్ వర్సెస్ సౌతాఫ్రికా- విశాఖపట్నం**
**అక్టోబరు 12- భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా- విశాఖపట్నం**
**అక్టోబరు 19- భారత్ వర్సెస్ ఇంగ్లండ్- ఇండోర్**
**అక్టోబరు 23- భారత్ వర్సెస్ న్యూజిలాండ్- నవీ ముంబై**
**అక్టోబరు 26- భారత్ వర్సెస్ బంగ్లాదేశ్- నవీ ముంబై**

### నాకౌట్ స్టేజ్ షెడ్యూల్

అక్టోబరు 29- సెమీ ఫైనల్ 1- కొలంబో/ గువాహటి
అక్టోబరు 30- సెమీ ఫైనల్ 2- నవీ ముంబై
నవంబరు 2- ఫైనల్- కొలంబో/నవీ ముంబై

### వన్డే వరల్డ్ కప్-2025 టోర్నీకి భారత మహిళా క్రికెట్ జట్టు

హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రిచా ఘోష్, అమన్ జోత్ కౌర్, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, శ్రీచరణి, స్నేహ్ రాణా.

**స్టాండ్ బై:** సయాలీ సతఘరే, తేజల్ హసబ్నిస్, ప్రేమ రావత్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రి, మిన్ను మణి.

## కొత్త అధ్యాయం ప్రారంభం..



భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌తో వైవాహిక బంధం నుండి విడిపోయిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీవర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. 2020 డిసెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటైన వీరిద్దరూ 2022 నుంచి విడివిడిగా ఉంటున్నారు. దాదాపు 18 నెలల అనంతరం ఈ ఏడాది మార్చిలో అధికారికంగా విడాకులు మంజూరయ్యాయి. తీర్పు వెలువరించే సమయంలో తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ వెల్లడించింది. తాజాగా "ఎదిగేందుకు ఇదే సరైన సమయం. ఇప్పుడే కొత్త చాప్టర్ ఆరంభం" అంటూ ధనశ్రీ వర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీగా పెట్టుకుంది. ఈ పోస్టు ప్రస్తుతం వైరల్‌గా మారింది. విడాకుల సమయంలో నాపై చాలా ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. ఫేక్ మ్యారేజీ చేసుకున్నానని నిందించారు. పర్సనల్ లైఫ్ అని చెప్పేందుకు చాలా కారణాలు ఉంటాయి. నాణేనికి రెండువైపులా చూడాలి. కానీ, కొందరు మాత్రం ఒకవైపు చూసి అదే నిజమని నమ్ముతారు. కేవలం ఒక్క చేతితోనే చప్పట్లు కొట్టలేమని గుర్తించరు. విడాకుల కోసం మేం మానసికంగానూ సిద్ధమైనప్పటికీ.. తీర్పు వచ్చినప్పుడు మాత్రం ఏడుపును నియంత్రించుకోలేకపోయా. నా జీవితం నుంచి అతడే (చాహల్) ముందు వెళ్లిపోయాడు. అయినా ఇలాంటి విషయాల్లో ముందు నన్నే నిందిస్తారని తెలుసు, ఆ రోజు చాహల్ టీషర్ట్ స్టంట్ చేస్తాడని నాకు తెలుసు. నా జీవిత భాగస్వామికి ప్రతి విషయంలోనూ మద్దతుగా నిలిచా. అయినా నిందలు ఎదుర్కోవాల్సి వచ్చిందని ధనశ్రీ ఆవేదన వ్యక్తంచేసింది.

ధనశ్రీ వాదన ఇలాఉంటే. చాహల్ కూడా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశాడు. తనకూ సూసైడ్ చేసుకోవాలన్న ఆలోచనలు వచ్చినట్లు తెలిపాడు. విడాకుల తర్వాత నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నా జీవితంలో ఎవరినీ నేను మోసం చేయలేదు. నాకు ఇష్టమైన వాళ్లతో నమ్మకమైన వ్యక్తిగానే ఉన్నా. ఎవరి గురించైనా హృదయం నుంచే ఆలోచించానని ఆవేదన వ్యక్తం చేశాడు. విడాకుల అనంతరం ధనశ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. ఆ మొత్తంలో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.

## రెండో వన్‌డేలోనూ అదరగొట్టిన సౌతాఫ్రికా

- 84 పరుగులతో ఆస్ట్రేలియాపై ఘన విజయం
- మూడు మ్యాచ్‌ల సిరీస్ 2-0తో కైవసం
- సౌతాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్‌కే అరుదైన రికార్డ్

ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్ డే సిరీస్‌తో సౌతాఫ్రికా అదరగొడు తోంది. శుక్రవారం జరిగిన రెండో వన్ డేలో 84 పరుగుల తేడాతో విజయం సాధించిన సౌతాఫ్రికా మరో మ్యాచ్ మిగిలుండగానే మూడు మ్యాచ్‌ల సరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌట్ ఆయింది.

అనంతరం 278 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్ తొలినుంచి తడబడుతూ బ్యాటింగ్ చేసి 37.4 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌట్ ఆయింది. జోస్ ఇంగ్లిస్ 87 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ట్రవిస్ హెడ్ (6), మిచెల్ మార్ష్ (18), లబూషేన్ (1), క్యారీ (13) నిరాశ పరిచారు. కామెరూన్ గ్రీన్ (35) పరవాలేదనిపించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి ఐదు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించాడు. అతడికే ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు దక్కింది. నంద్రే బర్జర్, సేనురాన్ ముతుస్వామి రెండేసి వికెట్లు తీయగా, వియాన్ ముల్డర్ ఒక వికెట్ పడగొట్టాడు.

సౌతాఫ్రికా బ్యాటర్లలో మాథ్యూ బ్రీట్జ్‌కే (88), ట్రిస్టన్ స్టబ్స్ (74) అర్ధ సెంచరీలతో రాణించారు. టోనీ డి జోర్జి (38), వియాన్ ముల్డర్ (26), కేశవ్ మహారాజ్ (22 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. రికెల్టన్ (8), మార్క్రమ్ (0), బ్రెవిస్ (1) నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 3, బార్లెట్, నాథన్ ఎల్లిస్, లబూషేన్ తలో 2, హాజిల్ వుడ్ ఓ వికెట్ పడగొట్టారు.

### మాథ్యూ బ్రీట్జ్‌కే అరుదైన రికార్డు

దక్షిణాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్‌కే అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో సౌతాఫ్రికా మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. రెండో మ్యాచ్‌లో మాథ్యూ 78 బంతుల్లో 88 పరుగులు



సాధించాడు. ఈ ఇన్నింగ్స్ లో అతడు ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్ లు బాదాడు. ఇదే దూకుడు మీద సెంచరీ చేసేలా కనిపించినా.. నాథన్ ఎల్లిస్ బౌలింగ్లో చివరికి వెనుదిరిగాడు. దీంతో బ్రీట్జ్‌కే అరంగేట్రం నుంచి వరుసగా నాలుగు మ్యాచుల్లో 50 పైచిలుకు స్కోర్లు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. అవి కూడా మూడు వేర్వేరు ప్రత్యర్థి జట్ల మీద కావడం విశేషం. ఇందులో తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించటం విశేషం. ఇక టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా తన కెరీర్‌ను నాలుగు హాఫ్ సెంచరీలతో ప్రారంభించాడు. అయితే అవి అయిదు మ్యాచుల్లో వచ్చాయి. కానీ మాథ్యూ బ్రీట్జ్‌కే మాత్రం నాలుగు వరుస మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అలాగే ఐపీఎల్ 2025లోనూ ఈ బ్యాటర్ అరంగేట్రం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ తరపున తన తొలి మ్యాచ్ ఆడాడు.

### తొలి నాలుగు వన్డే మ్యాచుల్లో బ్రీట్జ్‌కే స్కోర్లు

150(148) - న్యూజిలాండ్‌పై
83(84) - పాకిస్థాన్‌పై
57(56) - ఆస్ట్రేలియాపై
88(78) - ఆస్ట్రేలియాపై

## దేశవ్యాప్తంగా క్రీడా ఉత్సవాలు

ఈనెల 29న జరిగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరిపేందుకు కేంద్రం నిర్ణయించింది. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తుంటారు. అయితే దేశంలో క్రీడా సంస్కృతిని చాటేందుకు ప్రతీ గ్రామం, జిల్లా, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, యూనివర్సిటీల్లో ఆటల పోటీలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తామని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.

### కొత్త చట్టం ప్రకారం బీసీసీఐ ఎన్నికలు..

వచ్చే నెల చివరి వారంలో బీసీసీఐ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే వాటిని నూతన జాతీయ క్రీడా చట్టం ప్రకారమే జరపాలని క్రీడా శాఖ భావిస్తోంది. కానీ ఆ సమయానికి కొత్త చట్టం నియమ నిబంధనలు కార్యరూపం దాల్చాల్సి ఉంటుంది. లేని పక్షంలో సుప్రీంకోర్టు నియమిత జస్టిస్ లోధా కమిటీ మార్గదర్శకాలను అనుసరించే జరిగే అవకాశం ఉంది. దీని ప్రకారం బోర్డు అధ్యక్షుడి గరిష్ఠ వయస్సు 70 ఏళ్ల లోపే ఉండాలి. కానీ జాతీయ క్రీడా చట్టం ప్రకారం 75 ఏళ్లున్నా పోటీ చేసేందుకు అవకాశం ఉంది. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ వయస్సు 70 దాటినప్పటికీ.. అతడు తాత్కాలిక చీఫ్‌గా కొనసాగుతున్నాడు.

చైతన్య రథం
సినిమా
శనివారం 23 ఆగస్టు 2025


# చిరు.. బర్త్‌డే ట్రీట్ అదిరింది!

చిరంజీవి హీరోగా రానున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రం ఒకటి. మెగాస్టార్ కెరీర్‌లో 157వ సినిమాగా తెరకెక్కిస్తున్న చిత్రంనుంచి చిరు పుట్టినరోజు కానుకగా అదిరే ట్రీట్‌ని మేకర్స్ ప్రామిస్ చేశారు. అనుకున్నట్టుగానే సాలిడ్ గ్లింప్స్ శుక్ర వారం వచ్చింది. చిత్రానికి 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ని లాక్ చేసినట్టుగా అనౌన్స్ చేశారు. అయితే గ్లింప్స్‌లో మాత్రం అనిల్ రావిపూడి చిరంజీవిని వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఇంట్రడ్యూస్ చేయడం హైలైట్. బ్లాక్ సూట్‌లో మెగాస్టార్ తన మార్క్ స్వాగ్‌తో నడుచుకుంటూ వస్తుంటే.. ఫ్యాన్స్‌కి రెండు కళ్ళు సరిపోవనే రీతిలో ఉంది. దీనితోపాటుగా రౌడీ అల్లుడు సినిమా సాంగ్ స్కోర్‌ని భీమ్స్ మిక్స్ చేయడం ఫ్యాన్స్‌కి మరింత ఇంపాక్ట్ అనే చెప్పాలి. ఇంకొక్క అంశం కూడా ఉండివుంటే గ్లింప్స్ నిండుగా ఉండేదనిపించింది. అనిల్ రావిపూడి కాంబినేషన్ అంటేనే కామెడీ. ఈ గ్లింప్స్‌లోనూ మెగాస్టార్ మార్క్ కామెడీ బిట్ ఉండి ఉంటే ఇంకెక్కడికో వెళ్లిపోయేదనిపించింది. మొత్తానికి వచ్చే ఏడాది సంక్రాంతికి మెగా బ్లాస్ట్ గట్టిగానే వర్కౌట్ అయ్యేలా కనిపిస్తుంది. ఈ చిత్రానికి వెంకీ మామ వాయిస్ ఓవర్ అందించగా.. సాహు గారపాటి నిర్మిస్తున్నారు.

## అంతా ఒరిజినలే..





'మన శంకరవరప్రసాదుగారు'లో వీఎఫ్ఎక్స్ తక్కువ వాడినట్టు దర్శకుడు అనిల్ రావిపూడి చెప్పారు. టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్లో మాట్లాడుతూ "సినిమా ఎలా ఉండనుందో గ్లింప్స్‌తో హింట్ ఇచ్చాను. మీరందరూ చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో దానికి రెండింతలు చూస్తారు. పాటలు, వినోదం అన్నీ అద్భుతంగా వచ్చాయి. ఆయన అసలు పేరు శివశంకర వరప్రసాద్‌ను కాస్త మార్చి 'మన శంకరవరప్రసాద్‌గారు' అని పెట్టాం. టైటిల్ గ్లింప్స్ వీడియోకు వాయిస్ ఓవర్ ఇచ్చినందుకు వెంకటేశ్‌కు థ్యాంక్స్. ప్రస్తుతానికి ఆయన వాయిస్ మాత్రమే విన్నారు. త్వరలోనే సినిమాలో ఎంట్రీ ఇవ్వనున్నారు. చిరంజీవి-వెంకటేశ్ కాంబో ఎలా ఉంటుందో ఈసారి సంక్రాంతికి సర్‌ప్రైజ్‌తో చూస్తారు. ఆ సర్‌ప్రైజ్‌లన్నీ ఒక్కొక్కటిగా రివీల్ చేస్తాం" అన్నారు. "నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవికి ధన్యవాదాలు. ఆయన పాట, ఆట, మ్యానరిజమ్స్, ఫైట్స్, లుక్స్‌ను అభిమానించని వారు, అనుకరించని వారు ఉండరు. చిరంజీవి లుక్ కోసం ఎంతో కష్టపడ్డారు. అది నా అదృష్టం. బాస్ పండగకు వస్తున్నాడు.." అన్నారు దర్శకుడు అనిల్.

## బ్లో అప్



# విశ్వంభర.. క్లీన్ విజువల్స్



తెలుగు సినిమా దిగ్గజ హీరోలలో ఒకరైన చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రాల్లో భారీ ఫాంటసీ చిత్రం "విశ్వంభర". దర్శకుడు వశిష్ట తెరకెక్కించిన సాలిడ్ ప్రాజెక్ట్ నుంచి మెగాస్టార్ పుట్టినరోజు కానుకగా వచ్చిన బర్త్ డే బ్లాస్ట్ టీజర్ ఇపుడు అదరగొడుతుంది. అయితే గత ఏడాది దసరా కానుకగా వచ్చిన గ్లింప్స్ ఎలాంటి రెస్పాన్స్‌ని అందుకుందో అందరికీ తెలిసిందే. పైగా అక్కడనుంచి సినిమా మరింత ఆలస్యం కావడంతో అభిమానుల్లో కొద్దిపాటి టెన్షన్ కూడా లేకపోలేదు.

ఇలా తగ్గిన అంచనాలు, ఆశలు బర్త్ డే టీజర్‌తో వెనక్కి వచ్చాయన్నట్టే ఉంది. ఎక్కడా విజువల్స్ పరంగా గతంలో వచ్చినట్టు నెగిటివ్ రిమార్క్ కనిపించడం లేదు. అలాగే సాలిడ్ క్వాలిటీ చూపించిన మేకర్స్ వచ్చే ఏడాది వేసవి ట్రీట్ గట్టిగానే ప్లాన్ చేసినట్టు ఉన్నారని చెప్పవచ్చు. సో విశ్వంభర పట్ల ప్రస్తుతం మంచి పాజిటివ్ వైబ్స్ నెలకొన్నాయి.




# బాబీ ప్రాజెక్టు.. రక్తపాతమేనట!

మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే కానుకగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్స్ ఇస్తున్నారు. ఆయన నటిస్తున్న సినిమాలకు సంబంధించి వరుస అప్డేట్స్ ఇస్తూ సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఇక మెగా 158 చిత్రాన్ని దర్శకుడు బాబీతో తెరకెక్కించబోతున్నట్టు గతంలోనే అనౌన్స్ చేశారు. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రక్తపాతంతో బెంచ్‌మార్క్ సెట్ చేసిన గొడ్డలిని ఇందులో చూపెట్టారు. ఇక సినిమాలో బ్లడ్ బాత్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో కాన్సెప్ట్ పోస్టర్‌తోనే చెప్పేశారు. ఈ సినిమా అన్ని అంశాల్లోనూ ర్యాంపేజ్ క్రియేట్ చేస్తుందని దర్శకుడు బాబీ ధీమాగా చెబుతున్నారు. సినిమాలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను స్టన్ చేయనుందన్నది టాక్. ఆయన ఈ సినిమాలో గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించనున్నారని తెలుస్తోంది. మొత్తానికి కాన్సెప్ట్ పోస్టర్‌తో మెగా158 ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుందనే విషయాన్ని మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాను కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ ఎన్‌కె ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# పూజ ప్లేస్‌లోకి శృతి?



అందాల భామ పూజా హెగ్డే చివరిసారిగా తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన చిత్రం 'ఆచార్య'. తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో కనిపించలేదు. రీసెంట్‌గా ఆమె హీరోయిన్‌గా నటించిన 'రెట్రో' ప్రమోషన్స్‌లో తాను త్వరలోనే తెలుగు సినిమాల్లో రీఎంట్రీ ఇస్తున్నట్టు పేర్కొంది. ఒక లవ్ స్టోరీకి సైన్ చేశానని, అదే తన టాలీవుడ్ రీ-ఎంట్రీ అవుతుందని ఆమె చెప్పింది. దీంతో ఆమె మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ కొత్త సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుందని అందరూ అనుకున్నారు. అయితే తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మరో బ్యూటీ శ్రుతి హాసన్ ఆ సినిమాలో నటిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో నెటిజన్లలో పూజా రీ-ఎంట్రీ ప్రాజెక్ట్ ఏది అన్న చర్చ మొదలైంది. కొంత మంది పూజా, శ్రుతి ఇద్దరూ ఆ సినిమాలో ఉంటారని అంటుండగా, మరికొందరు పూజా స్థానంలోకి శ్రుతిహాసన్ వచ్చిందని చెబుతున్నారు. మరి ఇందులో ఏది నిజం.. అసలు పూజా సినిమాలో శ్రుతి నటిస్తుందా.. లేక పూజా స్థానంలోకి శ్రుతి వచ్చిందా? అనేది తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే. ఇక ఈ సినిమాను రవి నెలకుదిటి డైరెక్ట్ చేస్తుండగా సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేయనున్నారు.

# కల నెరవేరని కూలి!

భారీ అంచనాల నడుమ విడుదలైన 'కూలీ' సినిమా బాక్సాఫీస్ దగ్గర వండర్స్ చేస్తుందని అందరూ అనుకున్నారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో రజనీకాంత్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేస్తుందని తమిళ సినీ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. దీంతో అభిమానుల్లోనూ అదే స్థాయి ఉత్సాహం కనిపించింది. అయితే, విడుదలైన తర్వాత కూలీ సినిమా మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తొలి వీకెండ్‌లో మంచి కలెక్షన్లు వచ్చినా, తర్వాత అవి బాగా తగ్గాయి. దీంతో ఇప్పటివరకు ఈ చిత్రం రూ.500 కోట్ల మార్క్ కూడా అందుకోలేకపోయింది. భారీ బడ్జెట్, స్టార్ హీరో ఇమేజ్, భారీ క్యాస్టింగ్ ఉన్నప్పటికీ, కథలో కొత్తదనం లేకపోవడం మరియు ఎమోషనల్ కనెక్ట్ కాకపోవడంతో వసూళ్లపై ప్రభావం పడింది. ఫలితంగా, రికార్డులు బద్దలు కొడుతుందని భావించిన 'కూలీ' చివరికి అంచనాలను అందుకోలేకపోయింది.

# విలనిజంలో వేరియేషన్స్ ఇవ్వొచ్చు

బాలకృష్ణ అంటే వ్యక్తి కాదు, శక్తి అంటున్నాడు ఆది పినిశెట్టి. బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పవర్‌ఫుల్ సినిమా 'అఖండ 2: తాండవం'. సంయుక్త కథానాయిక. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి విలన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బాలయ్యతో స్క్రీన్ పంచుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆది మాట్లాడారు. "తెరపై బాలకృష్ణ ఎలా కనిపిస్తారో నిజ జీవితంలోనూ అలానే ఉంటారు. ఆయన ఒక పవర్ హౌస్. ఎంతోమందికి స్ఫూర్తి. దృఢ సంకల్పంతో కష్టపడి పని చేస్తారు. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఇక బోయపాటి దర్శకత్వంలో మ్యాజిక్ ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా" అన్నారు. సినిమాలో విలన్‌గా నటించడం గురించి మాట్లాడుతూ.. "మనందరిలోనూ మంచి, చెడు రెండూ ఉంటాయి. పరిస్థితులను బట్టి పాజిటివ్, నెగెటివ్‌గా ఆలోచిస్తుంటాం. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉండే పాత్రలు చేస్తుంటే ఒక దశ తర్వాత వాటిపై ఆసక్తి ఉండదు. విలన్ పాత్రలకు హద్దు ఉండదు. నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. ప్రతి నాయకుడి పాత్రలు చాలా ఆసక్తిగా ఉంటాయి" అని అన్నారు. ఇక అఖండ-2 ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇటీవలే బాలయ్య తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేశారు. సీజీ, రీ రికార్డింగ్ పనులు ఒకేసారి జరుగుతున్నాయి. ఆగస్టు చివరికి పనులన్నీ పూర్తిచేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. సినిమా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసింది.

